


# నేటిధాత్రి

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

బుధవారం 29-07-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 112 రూ॥ 6.00








# మానవతా మూర్తి.

# సీఎం రేవంత్‌రెడ్డి



## రేవంత్‌రెడ్డికి అన్ని పార్టీల నుంచి అందుతున్న అభినందనలు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888





- పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రాణాలు కాపాడడం కోసం గ్రీన్ ఛానల్ ఏర్పాటు హర్షనీయం.
- బీఆర్ఎస్ పార్టీ నుంచి అభ్యర్థన వచ్చిన వెంటనే స్పందించారు.
- మానవతా దృక్పథం విలువ ఎంత గొప్పదో క్షణాలలో సీఎం రేవంత్ రెడ్డి చూపించారు.
- రాజకీయం రాజకీయమే, మానవత్వం, మానవత్వమే అని నిరూపించిన సీఎం రేవంత్.

- అంత స్పీడ్ గా సీఎం స్పందిస్తారని ఎవరూ ఊహించలేదు.
- గతంలో కేసీఆర్ విషయంలో కూడా అలాగే స్పందించారు.
- హుటాహుటిన కేసీఆర్ ను ప్రభుత్వమే పర్యవేక్షించింది.
- ఆసుపత్రి కి చేర్చింది.. వైద్య సదుపాయాలు అందించింది.
- అది రేవంత్ రెడ్డి సీఎం అయిన కొత్తలో కావడం వల్ల గొప్ప అని అప్పుడు ఎవరు అనుకోలేదు.
- పెద్ది సుదర్శన్ రెడ్డి విషయంలో కూడా అంతే వేగంగా స్పందించారు.
- అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
- పెద్దిని బతికించే ప్రయత్నం చేశారు.
- ప్రాణాల విషయంలో పార్టీల కతీతంగా స్పందించి గ్రేట్ సీఎం అనిపించుకున్నారు.
- సమాజంలో అన్ని వర్గాలనుంచి సీఎం రేవంత్ అభినందనలు అందుకుంటున్నారు.
- రాజకీయాలు వేరు, మానవ సంబంధాలు వేరని సీఎం రేవంత్ నిరూపించారు.
- నిత్యం బీఆర్ఎస్ నాయకులను తిట్టే రేవంత్ రెడ్డి లో నిజమైన వ్యక్తిత్వాన్ని చూస్తున్నారు.
- పార్టీలకతీతంగా ఇలాంటి సూహృద్భావ వాతావరణం ఎంతో మంచిది.
- రాజకీయ వ్యవస్థకు ఆదర్శనీయమైనది.
- భవిష్యత్తు లో నాయకులు, పాలకులు అనుసరించేందుకు మార్గమిది.
- రాజకీయాలలో కొత్త ఒరవడికి శ్రీకారమిది.
- శబాష్ రేవంత్ అని అందరూ కొనియాడుతున్న తరుణమిది.
- ఉప్పు, నిప్పు రాజకీయాల వరకే అని సీఎం రేవంత్ నిరూపించారు.
- పొలిటికల్ సూపర్ హీరో అని సీఎం రేవంత్ ప్రశంసలు అందుకుంటున్నారు.
- పొలిటికల్ సూపర్ హీరో అని సీఎం రేవంత్ ప్రశంసలు అందుకుంటున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

హైదరాబాద్, నేటిధాత్రి:

మానవత్వాన్ని మించిన మంచి పని లేదని పెద్దలన్నారు. ఆ మానవత్వాన్ని చాటుకొని సిఎం. రేవంత్‌రెడ్డి మానవతా మూర్తి అని కొనియాడబడుతున్నాడు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రాణాలు కాపాడడంలో సిఎం. రేవంత్‌రెడ్డి చూపిన చొరవను అందరూ హర్షిస్తున్నారు. పాలకుడిగా తన కర్తవ్యాన్ని చూపించినందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాలకుడిగా ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత వున్నా, సమయానికి స్పందించకపోతే ఎంత చేసినా వృధా ప్రయాస అవుతుంది. అలాంటిది పాలకులు సకాలంలో స్పందించే గుణం వుండడం కూడా ప్రజలకు ఎంతో అవసరం. ప్రతి ప్రాణానికి ఇలాంటి సందర్భం రాకూడదు. వచ్చినా స్పందించే గుణం వుండే పాలకులు వుంటే, ప్రజల ప్రాణాలకు భరోసా వుంటుందని మరోసారి సిఎం. రేవంత్ రెడ్డి వల్ల నిరూపితమైంది. అందుకే తెలంగాణ సమాజమంతా పార్టీలకతీతంగా సిఎం. రేవంత్‌రెడ్డిని కొనియాడుతున్నారు. రాజకీయ నాయకుల్లో ఇలాంటివి వుంటాయని కూడా ఎవరూ అనుకోరు. అలాంటి సందర్భాలు చాల తక్కువగా వుండడం వల్ల పాలకుల మీద కొన్ని సార్లు కొన్ని రకాల అభిప్రాయాలు వ్యక్తమౌతుంటాయి. అవే నిజమనుకునే భావన అందరిలోనూ వ్యక్తమౌతుంటుంది. కాని ప్రజల ప్రాణాల విషయంలో స్పందించే తీరును కూడా ప్రజలను ప్రభావితం చేస్తుంది. ఆ నాయకుడి విలువ, గొప్పదనం తెలుస్తుంది. ఇక్కడ సిఎం. రేవంత్‌రెడ్డి స్పందించిన తీరు కూడా ఆ కోవలోకి వస్తుంది. సహజంగా సిఎం. అంటే ఎంత బిజీగా వుంటారో తెలియంది కాదు. తనకు తాను సమయం కేటాయించుకోవడమే సహజంగా కుదరదు. ఒక రాష్ట్రానికి సిఎం. అయిన నాయకులు కుటుంబానికి కూడా సమయం కేటాయించే సందర్భం కొన్ని సార్లు దొరకదు. అలాంటి నాయకుడు మరో నాయకుడికి ఆపద వుందని తెలిసిన వెంటనే స్పందించే సమయం దొరకడం కూడా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అదృష్టమనే చెప్పాలి. సహజంగా ప్రత్యర్థి పార్టీలకు చెందిన నాయకులకు కూడా సేవలందిస్తారా? అని సందేహం చాల మందిలో వుంటుంది. రాజకీయాలు రాజకీయాలే, మానవత్వం మానవత్వమే అనే ఉద్దేశ్యం వున్న నాయకులకు ఏదైనా సాధ్యమౌతుందిన సిఎం. రేవంత్‌రెడ్డి నిరూపించారు. ఆయనతోపాటు ఆయన చుట్టూ వున్న వాళ్లు కూడా సకాలంలో ఆయనకు సమాచారం చేరవేయడాన్ని కూడా అభినందించాల్సిందే. ఎందుకంటే ఆ సమయంలో సమచారం వాళ్లు తెలుసుకోలేకోలేకపోయినా, ఆ సమచారాన్ని సిఎం. రేవంత్‌కు చేరవేయలేకపోయినా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైయ్యే ప్రమాదం లేకపోలేదు. తానే కాదు, తన చుట్టూ వున్న వాళ్లు కూడా ఎంతో కొంత స్పందించే మనస్తత్వం వున్నవాళ్లే అని తేలిపోయింది. ఇలాంటి నిర్ణయాలతో ప్రజల్లో కూడా ప్రభుత్వం మీద ఎంతో నమ్మకం కలుగుతుంది. ఏదైనా ఆపద వస్తే ప్రభుత్వం ఆదుకుంటుందన్న విశ్వాసం కలుగుతుందని చెప్పడంలో సందేహం లేదు. ఎందుకంటే కింది స్థాయి నుంచి పై స్థాయిదాకా నాయకులు కూడా స్పందించే గుణం వుంటే తప్ప ఇలాంటి మంచి పనులు జరగవు. వరంగల్ లాంటి మహానగరంలో కూడా క్రిటికల్ వైద్యం అందే రోజులు ఇంకా లేకపోవడం ఒక రకంగా విడ్డూరం. గుండెపోటు వ్యాధులు, మరణాలు ఈ మధ్య కాలంలో మరీ ఎక్కువైపోతున్నాయి. కోవిడ్ తర్వాత గుండెపోటు వస్తున్న వారి సంఖ్య పెరిగిపోతూ వుంది. ఇలాంటి పరిస్థితుల్లో వరంగల్ లాంటి మహనగరంలో కూడా సరైన వైద్య విధానం అందుబాటులో లేకపోవడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అవి వెలుగులోకి రావు. ఎందుకంటే సామాన్యులకు ప్రభుత్వాసుపత్రులో, ప్రైవేటు ఆసుపత్రులే దిక్కు. అక్కడి ఒక వేళ హైదరాబాద్‌కు తరలించే సమయంలో మార్గ మధ్యంలోనే ప్రాణాలు పోతున్న వారు కూడా వుంటారు. అలాంటి పరిస్థితి సుదర్శన్‌రెడ్డికి రాకుండా చూసుకోవడం కోసం గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి, హైదరాబాద్‌కు తరలించారు. ఆయన ప్రాణాల మీద భరోసా కల్పించారు. ఇప్పటికైతే అత్యుత్తమమైన వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే అందరికీ ఇలాంటి సదుపాయాలు కల్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. కాకపోతే మన వైద్య విధానంలో వున్న డొల్లతనం మాత్రం ఈ విదంగా వెలుగులోకి వచ్చింది. పెద్ది సుదర్శన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అగ్రనాయకుడు కావడం వల్ల, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంటనే స్పందించారు. వాళ్లు కూడా ఒక నాయకుడి పట్ల స్పందిచిన తీరును కూడా ప్రజలు హర్షిస్తున్నారు. పార్టీకి చెందిన అగ్రనాయకులంతా హుటాహుటిన వరంగల్ చేరుకోవడం, మెరుగైన వైద్యం కోసం ఆరాటపడడం వల్లనే ఇదంతా సాధ్యమైంది. పెద్ది సుదర్శన్‌రెడ్డికి అత్యవసర వైద్యం అందాల్సిన అసవరం వున్నందున బిఆర్ఎస్ తరుపున పార్టీ పెద్దలు కేటిఆర్, హరీష్‌రావులు చొరవ తీసుకొని సిఎం. రేవంత్‌రెడ్డిని కోరడం జరిగింది. అందుకు సిఎం. వెంటనే స్పందించి, అదికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇవన్నీ చకచకా జరిగిపోయాయి. ఇందులో సిఎం. రేవంత్ రెడ్డిని ప్రజలంతా మెచ్చుకుంటున్నారు. మానవతా దృక్పథం అనేది ఎంత గొప్పదో సిఎం. రేవంత్‌రెడ్డి నిరూపించారు. ఆ స్పందన ఎంత గొప్పదో చూపించారు. ప్రత్యర్థి పార్టీ నాయకుడు అయినా సరే క్షణం ఆలోచించకుండా వెంటనే స్పందించడం కూడా ఎంతో గొప్ప విషయం. గత ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది రోజుల్లోనే మాజీ సిఎం. కేసిఆర్‌కు తొంటి విరిగింది. ఆ విషయం తెలిసిన వెంటనే సిఎం. రేవంత్‌రెడ్డి ఇలాగే స్పందించారు. కేసిఆర్‌ను హుటాహుటిన యశోద ఆసుపత్రికి చేర్పించారు. వైద్యం చేయించారు. అంతే కాకుండా రేవంత్ రెడ్డి స్వయంగా యశోదా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆసుపత్రి వర్గాలకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడిక్కడే ఆదేశాలు జారీ చేశారు. కేసిఆర్‌కు అందుతున్న వైద్యం మీద సమీక్ష చేశారు. కేసిఆర్‌కు ధైర్యం చెప్పారు. అప్పుడే అందరూ సిఎం. రేవంత్‌రెడ్డిని అభినందించారు. ఆయన సహజమైన స్వభావం గురించి చెప్పుకున్నారు. నిత్యం బిఆర్ఎస్ నాయకులను తిట్టినతిట్టు తిట్టకుండా వుండే సిఎం. రేవంత్‌రెడ్డిలో ఇంత మానవత్వం దాగి వుందా? అనే చర్చ జోరుగా సాగుతోంది. సహజంగా సిఎం. రేవంత్‌రెడ్డి తిట్టే తిట్టే తిట్లను చూసిన వారికి ఎవరికైనా బిఆర్ఎస్ నాయకులు మీద ఎంతో కోపం వున్నట్లు అనిపిస్తుంది. రాజకీయంగా పగ సాధిస్తున్నారా? అనే అనుమానం కల్గుతుంది. కాని ఆ మాటల వెనుక రాజకీయం తప్ప మరో ఉద్దేశ్యం వుండదని, లేదని పెద్ది విషయంలో స్పందించిన తీరుతో అర్ధమైపోయింది. రాజకీయాలన్న తర్వాత ఒక్కొక్కరి స్టైల్ ఒక్కరిది. సిఎం. రేవంత్‌రెడ్డిది మరీ ప్రత్యేకమైనది. ఎందుకంటే సిఎం. రేవంత్ రెడ్డి కిందిస్థాయి నుంచి ఎదిగిన నాయకుడు. ఆయనకు క్షేత్ర స్థాయి నుంచి నాయకులు ఎదిగిన తీరు, వారు పడే శ్రమ, ఎదుర్కొనే ఒత్తిడి బాగా తెలుసు. నాయకులు, కార్యకర్తలు కొంత మంది ఎందుకు అనారోగ్యాల పాలౌతుంటారో సిఎం. రేవంత్‌కు తెలుసు. అలాంటి వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత అటు పార్టీల పైనే కాకుండా, పాలకుల మీద కూడా వుందని సిఎం. రేవంత్ రెడ్డి నిరూపించారు. రాజకీయాలకు అతీతంతంగా మానవత్వాన్ని ప్రదర్శించాలని స్పూర్తిని నింపారు. రాజకీయాలు ఎన్ని వున్నా, ప్రాణాల విషయంలో సుహృద్భావమైన వాతావరణం కల్పించడం పాలకుల బాధ్యత అని కూడా సిఎం. రేవంత్‌రెడ్డి నిరూపించారు. భవిష్యత్తులో ఏ నాయకుడైనా సరే ఇదే అనుసరించాలన్న విధంగా మార్గం వేసినట్లైంది. సహజంగా సొంత పార్టీ నేతలకు ఇబ్బంది అయినప్పుడే పాలకులు స్పందిచిన సందర్భాలు చూసిన వాళ్లకు, పార్టీల కతీతంగా పాలకులు వ్యవహరించాలని సిఎం. రేవంత్‌రెడ్డి కొత్త పాఠం నేర్పినట్లైంది. ఈ తరానికి ఆదర్శంగా సిఎం. రేవంత్ రెడ్డి నిలిచినట్లైంది. అందుకే అందరూ ఆయనను శభాష్ రేవంత్‌రెడ్డి అని కొనియాడుతున్నారు. పొలిటికల్ సూపర్ హీరో అని కీర్తిస్తున్నారు.



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



బుధవారం 29-07-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 112 రూ॥ 6.00




# అతివాద వామపక్ష అజెండాగా మారిన విద్యార్థుల నిరసన

మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత **36 రోజుల నిరసన విరమణ**

- హింసాత్మక ఆందోళనను ప్రోత్సహించిన యోగేంద్రయాదవ్
- నిరసన ప్రదేశంలో సిమి వ్యవస్థాపకుడు సయ్యద్ ఖాసిం రసూల్ ఇలియాస్
- జమాత్-ఎ-ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ సలీం ఇంజనీర్ కూడా హాజరు
- నిరసనల ముసుగులో సోషల్ మీడియాలో వెల్లువెత్తిన అసభ్యకరమైన కంటెంట్



**యోగేంద్ర యాదవ్**
ఇక్కడి ప్రజాస్వామ్యం పార్లమెంట్ పుస్తకంలో నుంచి కాదు, వీధుల నుంచి నేర్చుకోవాలి.



**కునాల్ కామ్రా**
భగవాన్ రాముడిపై వ్యాఖ్యలు చేసే వ్యక్తులకు కూడా గళం.



**సమద్ బషీర్ గురుపర్ అలీఘర్**
సిపిఎం వ్యవస్థాపకుడు నిరసన ప్రదేశంలో హాజరు.



**ప్రొఫెసర్ నసీం ఇంజనీర్**
జమాత్-ఎ-ఇస్లామీ ఫ్రంట్ ఉపాధ్యక్షుడు కూడా నిరసనలో పాల్గొన్నారు.



**మహమ్మద్ హరాచా**
ఉగ్రవాద కేసుల న్యాయవాది, ఉద్యమానికి మద్దతుగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## నిరసన అసలు లక్ష్యం ఏమిటి?

- ఎన్టీఏ వ్యవస్థపై పరిశీలన
- 20 లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్త ప్రభావంలో
- ఒకే పరీక్షకు భిన్నమైన ఆందోళనలు?
- నాణ్యమైన విద్యకు వ్యవస్థలో మార్పులు ఎందుకు?
- నకిలీ డిగ్రీలు, లక్ష్యం నియామకాలు, అడ్మిషన్లపై వివాదాలు

## నిరసన వెనక ఎవరున్నారు?

-రామమూర్తి అనుసరణలో వామపక్ష వర్గాలు
-సోషల్ వేదికల ఉద్యమాల శ్రేణులు
-జర్నలిస్టులు మరియు ఉపాధ్యాయులు
-భాషావాద, మతపరమైన నాయకులు
-హింస, విద్వేషాన్ని రెచ్చగొట్టే నినాదాలు
-సోషల్ మీడియాలో అనుమానాస్పద, ఉద్రిక్తతపూరిత కంటెంట్ చరిత్ర చెబుతున్న పాఠం

| రష్యా (1900) | భారతదేశం (1960--70) | పంజాబ్ (1980) | ఇరాన్ (1979) | చైనా (1919) |
|---|---|---|---|---|
| ఉద్యమాల పేరిట విద్యార్థులను రాజకీయ ఉద్యమాల్లో బలిగా మార్చారు. | నక్సలైట్ ఉద్యమంలో విద్యార్థులను యువకులను కలిపారు. | విద్యార్థి ఉద్యమాలను తీవ్రవాద శక్తులు ఉపయోగించుకున్నాయి. | విప్లవ ఉద్యమంలో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారు. | మే నాలుగో ఉద్యమంలో ఉద్యోగంలేని విద్యార్థులు నాయకత్వం వహించారు. |









చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


హైదరాబాద్, నేటిధాత్రి:

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత, 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 36 రోజుల నిరసనను విరమించింది. ఇప్పుడు ఆ నిరసన ముగిసింది కాబట్టి, దానివల్ల నిజంగా ఏమి సాధించబడింది మరియు పరిష్కారం లేకుండా మిగిలిపోయిన లోతైన సమస్యలు ఏమిటి అని ప్రశ్నించుకోవడం అవసరం.

సీజేపీ నిరసన ప్రారంభమైనప్పుడు, ఆ పార్టీ పట్ల కాకపోయినా, కనీసం వారి అజెండా పట్ల విస్తృత మద్దతు లభించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీసీ) మరోసారి లక్షలాది మంది అభ్యర్థులను నిరాశపరిచింది. ఎన్‌టీసీ వైఫల్యం చెందడం ఇదే మొదటిసారి కాదు. ఏళ్ల తరబడి పరీక్ష కోసం సన్నద్ధమైన విద్యార్థుల కఅషి, పరిపాలనాపరమైన వైఫల్యం కారణంగా వఅథా అయిపోయింది.

ప్రశ్నపత్రం లీక్ కావడం గుర్తించడం, పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహిం చడం, దర్యాప్తునకు ఆదేశించడం, బాధ్యులను అరెస్టు చేయడం మరియు కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానానికి మారడాన్ని ప్రకటించడం వంటి చర్యలను ప్రభుత్వం అసాధారణ వేగంతో చేపట్టింది. ఇది మంచి పరిష్కారమే అయినప్పటికీ, అనేక ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి.

20 లక్షల మంది అభ్యర్థులు పాల్గనే స్థాయిలో, ఎటువంటి లోపాలకు తావులేని పరీక్షా వ్యవస్థను భారతదేశం నిర్మించగలదా?

ఒక యువకుడి భవిష్యత్తు అంతా ఒకే రోజు జరిగే ఒకే పరీక్షపై ఆధారపడి ఉండాలా?

దేశీయ పోటీ తీవ్రతకు అనుగుణంగా నాణ్యతను నిర్ధారించే యంత్రాంగాలు భారతీయ ఉన్నత విద్యా వ్యవస్థలో ఉన్నాయా?

భారతీయ విద్యా సంస్థలు ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకోవడానికి ఎంత సమయం పడుతుంది?

నకిలీ డిగ్రీల జారీ, అటువంటి నకిలీ అర్హతలతో అధ్యాపకుల నియామకం మరియు బోధనా సిబ్బంది నియామకంలో విస్తఅతమైన అక్రమాలు, అవినీతి వంటి అనేక ఇతర తీవ్రమైన సమస్యలు ఉన్నత విద్యను పట్టిపీడిస్తున్నాయి. స్వయంగా వైస్ ఛాన్సలర్ల డిగ్రీల ప్రామాణికతపై కూడా ప్రశ్నలు తలెత్తిన సందర్భాలు ఉన్నాయి.

ఈ వ్యవస్థాగత లోపాలలో చాలా వరకు ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ఉన్నప్పటికీ, వాటిని పరిష్కరించి ఉన్నత విద్యా వ్యవస్థలో విశ్వసనీయతను పునరుద్ధరించే బాధ్యత మా త్రం ప్రస్తుత ప్రభుత్వంపైనే ఉంది. ఇవి ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో చర్చించదగిన అంశాలు; ఈ చర్చ ఒక రణరంగంగా మారకుండానే వాటిపై చర్చ జరగాలి. కాబట్టి, రీనీట్ ఫలితాలు వెలువడిన తర్వాత కూడా అర్థవంతమైన నిరసనను కొనసాగిం చడానికి ఆందోళనకారులకు తగిన కారణం ఉంది.

అయితే, వాస్తవానికి జరిగింది అది కాదు. వారాలు గడిచేకొద్దీ ఆ నిరసన స్పష్టమైన లక్ష్యం నుండి పక్కదారి పట్టి, విస్తఅతమైన మరియు అస్పష్టమైన రూపం దాల్చింది. ఇది చివరకు అందరికీ తెలిసిన 'అతివాద వామపక్ష' అజెండాను ప్రచారం చేసే వేదికగా మారింది. భారత నిరసనల చరిత్రలో, కేవలం జవాబుదారీతనం కోరడం కన్నా ఎంతో ఎక్కువ తీవ్రతను మోసిన 'ఆజాదీ' తరహా నినాదాలతో పాటు, 'బ్రాహ్మణవాద్' అని పిలుపునిచ్చే ప్లకార్డులు, నినాదాలు కూడా కనిపించాయి.

ఈ కాలంలో భగవాన్ రాముడి గురించి హాస్యనటుడు కునాల్ కామ్రా చేసిన వ్యాఖ్యలు, రాజకీయ వ్యంగ్యం హద్దులు దాటి, బాధ కలిగించే మతపరమైన అపహాస్యంగా మారాయని తీవ్ర ఖండనకు గురయ్యాయి. "భారతదేశానికి నేపాల్ తరహా చర్యలు అవసరం" అని తెలిపే ప్లకార్డులు, బంగ్లాదేశ్‌లో 2024లో జరిగిన అశాంతి గురించిన ప్రస్తావనలు, పరీక్షల సంస్కరణల డిమాండ్ కంటే హింసను రెచ్చగొట్టాలనే ఉద్దేశాన్ని స్పష్టంగా వెల్లడించాయి.

ఫైజ్ కవితలోని విగ్రహారాధన, అవిశ్వాసులైన హిందువుల గురించిన అత్యంత బాధాకరమైన ప్రస్తావనలను పట్టించుకోకుండా, ఒక మహిళ 'హమ్ దేఖేంగే' పాటను పాడింది. అందులో 'బస్ నామ్ రహేగా అల్లా కా' అనే వాక్యాన్ని ఏదో పండాల్ హారతి ఇస్తున్నట్లుగా ఉద్వేగభరితంగా నొక్కి చెప్పింది. తాను పాడుతున్న ఆ వాక్యమే తన సొంత సమాజం అంతరించిపోతుందని ముందే చెబుతోందని ఆమెకు తెలియదు.

గత దశాబ్ద కాలంలో జరిగిన దాదాపు ప్రతి ప్రధాన ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంలోనూ పాల్గ న్న యోగేంద్ర యాదవ్, అత్యంత కీలకమైన మార్పుకు సంకేతం ఇచ్చారు. ఆయన ప్రతిపాదించిన 'ప్రతిఘటన రాజకీయాలు' అనేవి, నిరంతర, హింసాత్మక ఆందోళనల ద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోయడమే లక్ష్యంగా ఒక తిరుగుబాటును రెచ్చగొట్టడానికి, వ్యవస్థీకఅత వీధి ఉద్యమాలకు ఇచ్చే పరోక్ష పిలుపులే. ఈసారి ఆయన సూటిగా మాట్లాడారు. "ఇక పై ప్రజాస్వామ్యం పార్లమెంటు నుండి కాదు, వీధుల నుండి నడుస్తుంది" అని ఆయన అన్నారు.

నిరసన ప్రదేశాలలో సిమి వ్యవస్థాపకుడు సయ్యద్ ఖాసిం రసూల్ ఇలియాస్, జమాత్-ఎ-ఇ స్లామీ హింద్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ సలీం ఇంజనీర్, మరియు ప్రముఖ ఉగ్రవాద కేసులను వాదించడంలో, తుపాకీ లైసెన్సు వర్క్‌షాప్‌లను నిర్వహించడంలో పేరుగాంచిన న్యాయవాది మహమూద్ పరాచా వంటి ఇస్లామిస్టుల ఉనికి, మరియు ఈ నిరసనల ముసుగులో సోషల్ మీడియాలో వెల్లువెత్తిన అసభ్యకరమైన, దూషణాత్మకమైన కంటెంట్, నిరసనల సమగ్రతను మరింతగా నీరుగార్చాయి.

ఇదంతా ఒక పెద్ద ప్రశ్నను లేవనెత్తుతుంది...అదేమిటంటే, అసలు భారతదేశంలోని విద్యావంతులైన యువత ఇటువంటి సమీకరణకు ఎందుకు ఇంత సారవంతమైన క్షేత్రంగా మారారు? దీనికి నిజాయితీతో కూడిన సమాధానం రాజకీయ ఆర్థిక వ్యవస్థలో ఉంది, కుట్రలలో కాదు.

సామూహిక విద్య ఉండి, దానికి సరిసమానమైన సామూహిక ఉపాధి లేనంత కాలం, చదువుకున్నా తగినంత ఉపాధి లేని యువత తీవ్రవాద రాజకీయాలకు మండే పదార్థంగా ఉన్నారు.

ఈ నమూనా చరిత్ర పొడవునా ఆశ్చర్యకరమైన స్థిరత్వంతో పునరావఅత మవుతుంది. పంతొమ్మిదవ శతాబ్దం చివరిలో మరియు ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో రష్యాలో, జారిస్ట్ వ్యవస్థలో స్థానం సంపాదించలేకపోయిన, విద్యావంతులైనప్పటికీ సామాజికంగా నిలకడ లేని మతగురువులు, చిన్న అధికారులు మరియు పేద ఉన్నత వర్గాల కుమారులైన 'రజ్నోచింత్సీ'లే నరోద్నిక్ ఉద్యమంలో, ఆ తర్వాత బోల్షెవిక్ కేడర్లలో చేరారు.

లెనిన్ స్వయంగా తన 'వాట్ ఈజ్ టు బి డన్?' అనే కరపత్రంలో, విప్లవాత్మక చైతన్యాన్ని స్వయంగా పొందలేని కార్మిక వర్గానికి, దానిని ఒక విద్యావంతులైన అగ్రగామి బఅందం అందించాలనే ఆలోచన ఆధారంగా తన సంస్థాగత సిద్ధాంతాన్ని రూపొందించారు.

1960లు మరియు 70లలో భారతదేశంలో, నక్సలైట్ ఉద్యమం కలకత్తాలోని ప్రెసిడెన్సీ కళా శాల మరియు జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులైన వారిపై ఎక్కువగా ఆధారపడింది. డిగ్రీలు ఉండి, స్పష్టమైన ఆర్థిక భవిష్యత్తు లేని ఈ యువకులకు, "వర్గ శత్రువులను నిర్మూలించండి" అన్న చారు మజుందార్ పిలుపు, కార్మిక మార్కెట్ అందించడంలో విఫలమైన ఒక భావజాలాన్ని, ఒక గుర్తింపును మరియు ఒక లక్ష్యాన్ని అందించింది.

పెరూ యొక్క "షైనింగ్ పాత్"ను తత్వశాస్త్ర ప్రొఫెసర్ అయిన అబిమాయెల్ గుజ్మాన్ స్థాపించి, నాయకత్వం వహించారు. దీని తొలి కేడర్లో అధికశాతం మంది, పెరూ ఆర్థిక వ్యవస్థకు ఏమా త్రం ఉపయోగపడని డిగ్రీలు పొందిన ప్రాంతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులే ఉన్నారు.

ఇరాన్ యొక్క 1979 విప్లవం, దాని ఫలితాలలో కమ్యూనిస్ట్ కానప్పటికీ, దాని కీలకమైన తొలి దశలో, షా ఆర్థిక వ్యవస్థ తగినంత వేగంగా చేర్చుకోలేని, అధిక విద్యావంతులైన, తక్కువ ఉపాధి ఉన్న పట్టణ యువత ద్వారా ముందుకు నడిపించబడింది.

చైనా చరిత్ర నుండి కూడా ఇలాంటి పాఠాన్నే నేర్చుకోవచ్చు. 1905లో ఇంపీరియల్ పరీక్షలను రద్దు చేయడం, చైనాలోని విద్యావంతులైన ఉన్నత వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగంలోకి వెళ్ళే సాం ప్రదాయ మార్గాన్ని మూసివేసింది. రిపబ్లిక్ యుద్ధ ప్రభువుల గందరగోళంలోకి జారిపోయిన తర్వాత, దాని స్థానంలో ప్రత్యామ్నాయాలు పెద్దగా ఏమీ మిగల్లేదు. నిరాశకు గురైన, అర్హతలు ఉండి కూడా ఉద్యోగాలు లేని ఆ తరం 1919లో మే ఫోర్త్ ఉద్యమానికి నాయకత్వం వహించింది. రెండేళ్లలోనే చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపకులను తయారు చేసింది. వారిలో మావోతో సహా చాలామంది రైతులు కాదు, తక్కువ జీతాలు తీసుకునే ఉపాధ్యాయులు, గుమాస్తాలు, గ్రంథపాలకులే. ప్రతి సందర్భంలోనూ భావజాలం వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఉద్యమకారులను చేర్చుకునే వర్గం మాత్రం నిర్మాణాత్మకంగా ఒకే విధంగా ఉంది - అర్హతలు ఉండి, వాటికి తగిన జీవనోపాధి లేనియువకులు; తీరిక సమయం, మనోవేదన, మరియు తరచుగా నిజమైన మేధోపరమైన గంభీరత పుష్కలంగా ఉన్న యువకులు. విప్లవ ఉద్యమాలకు ఈ విషయం తెలుసు, అందుకే అవి ఎల్లప్పుడూ కర్మాగారాల కంటే విశ్వవిద్యాలయాల చుట్టూనే సంఘటితమవుతాయి. ఎందుకంటే, దాదాపు ఏ ఇతర సంస్థల కంటే కూడా క్యాంపస్‌లు ఈ ప్రత్యేకమైన అసంతఅప్తి మరియు తీరిక సమయం కలయికను మరింత సమర్థవంతంగా కేంద్రీకరిస్తాయి.

## పెద్ద ప్రశ్న

- చదివినా ఉద్యోగం లేకపోతే తీవ్ర భావజాలాలకు ఎందుకు?
- సామాజిక దిశ ఉండాలి...
- కానీ సముచిత ఉపాధి కూడా రావాలి...
- అదే అసలైన కర్తవ్యం!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి

నిష్పక్షపాత నిర్భయ నిజం

22nd ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



బుధవారం 29-07-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 112 రూ॥ 6.00

## నీట్ నిరసనలపై
# సుప్రీంకోర్టు కీలక జోక్యం

- మైనర్లు, నేరచరిత్ర లేని విద్యార్థుల విడుదలకు ఆదేశం
- కఠిన చర్యలు వద్దన్న ధర్మాసనం..
- కేసుల ఉపసంహరణకు బీహార్, అస్సాం నిర్ణయం




న్యూఢిల్లీ,నేటిధాత్రి:
నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల నిరసనల నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 18 ఏళ్లలోపు మైనర్లు, నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసుల్లో ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. శాంతియుత నిరసన రాజ్యాంగబద్ధ హక్కని పేర్కొన్న ధర్మాసనం, విద్యార్థులపై బలప్రయోగం చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఘటనలపై స్వతంత్ర విచారణ అవసరమని అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా నిరసనల నిర్వహణకు ఒకే విధమైన విధానాన్ని రూపొందించాలని కూడా సూచించింది.
సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో నీట్ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులకు మరో ఊరట లభించింది. బీహార్, అస్సాం ప్రభుత్వాలు విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని నిర్ణయించాయి. అరెస్టైన విద్యార్థులను విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాయి. రాజస్థాన్ ప్రభుత్వం కూడా ఇదే తరహా నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. దీంతో వేలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఊరట నెలకొంది.

# తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లు ఇవ్వండి



## కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

### పేపర్ లీక్‌లపై కఠిన చట్టం అవసరం..
## హైడ్రా కొనసాగుతుంది..
### ఫీజు బకాయిలు గత ప్రభుత్వమే మిగిల్చింది



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ పథకం కింద 11,56,915 ఇళ్లను తక్షణమే కేటాయించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. రాష్ట్రంలో పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కేంద్ర పథకాన్ని వినియోగించుకోకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకు భారీ డిమాండ్ ఏర్పడిందని వివరించారు. ఆవాస్ ప్లస్ సర్వేలో గుర్తించిన 11.56 లక్షల అర్హ కుటుంబాలకు కేంద్రం ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా అదనపు పనులను చేర్చాలని, రైతులకు కూరగాయల సాగు, పశుగ్రాసం, పట్టు పురుగుల పెంపకం, వెదురు తోటలు, పండ్ల తోటల అభివృద్ధి, భూసంరక్షణ వంటి పనులకు అవకాశం కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ సమయంలో 90 రోజుల ఉపాధి పనులకు అనుమతి ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు.

### పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం అవసరం

కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నపత్రాల లీకేజీలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా నడుస్తున్న శిక్షణ కేంద్రాలు ప్రశ్నపత్రాల లీకేజీలకు కేంద్రాలుగా మారుతున్నాయని, దేశవ్యాప్తంగా ఒకే విధమైన విధానం రూపొందించాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని, గతంలో గ్లోబరీనా వంటి సంస్థల అక్రమాలపై చర్యలు తీసుకోకపోవడంతో అవి సీబీఎస్ఈ పరీక్షల వరకు విస్తరించాయని విమర్శించారు.

### ఫీజు బకాయిలు రూ. 8 వేల కోట్లు

గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ. 8 వేల కోట్ల బకాయిలు మిగిల్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. అక్రమాలకు పాల్పడిన విద్యాసంస్థలపై అప్రమత్తత, అమలు విభాగం విచారణ కొనసాగుతోందని చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న సంస్థలకు బకాయిలు చెల్లిస్తామని, ఇకపై ప్రతి విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజులను అదే ఏడాదిలో చెల్లించే విధంగా ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు.

### హైడ్రా పనులు కొనసాగుతాయి

ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణలను తొలగించడంలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూనే ప్రజా ప్రయోజనాల కోసం హైడ్రా చర్యలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆక్రమణదారులను రక్షించేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. హైడ్రా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అత్యంత ముఖ్యమైన సంస్కరణల్లో ఒకటిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం

- దోషులకు పదేళ్ల జైలు.. రూ. 10 కోట్ల జరిమానా
- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో మంత్రి జితేంద్ర సింగ్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రశ్నపత్రాల లీకేజీలను శాశ్వతంగా అరికట్టడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకొచ్చిందని

05 లో

# హైడ్రాను బంగాళాఖాతంలో పడేస్తాం



- మా ప్రభుత్వం రాగానే రద్దు చేస్తాం.. హైకోర్టు వ్యాఖ్యలే నిదర్శనం
- హైడ్రాపై కేటీఆర్ తీవ్ర విమర్శలు.. ఖాజీపేటకు రైల్వే డివిజన్ కోరిన బీఆర్ఎస్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజే హైడ్రాను రద్దు చేసి బంగాళాఖాతంలో పడేస్తామని బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. హైకోర్టు హైడ్రాపై చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటివని పేర్కొన్నారు. ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన అనంతరం ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్‌రావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

### ఎంపిక చేసిన వారిపైనే చర్యలని ఆరోపణ

హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చి, అధికార పార్టీకి చెందిన నేతల భవనాలను మాత్రం వదిలేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, అధికార పార్టీ నేతల నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని, హైడ్రా బ్లాక్‌మెయిల్ సాధనంగా మారిందని విమర్శించారు. రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీసి భయాందోళనలు సృష్టిస్తున్నారని అన్నారు.

### భూ వ్యవహారాలపై విమర్శలు

నిషేధిత భూముల విస్తీర్ణం గతంతో పోలిస్తే భారీగా పెరిగిందని కేటీఆర్ ఆరోపించారు. భూ వ్యవహారాల్లో ప్రభుత్వ వైఫల్యాలే ఇందుకు కారణమని, భూ సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.

### ఖాజీపేటకు రైల్వే డివిజన్ కోరాం

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశంలో ఖాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు, రైల్వే పునర్విభజన, తెలంగాణకు సంబంధించిన పలు రైల్వే ప్రాజెక్టులపై విజ్ఞప్తి చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ఖాజీపేటతో పాటు కొత్తగూడెం రైల్వే డివిజన్ ఏర్పాటుపైనా సానుకూలంగా పరిశీలించాలని కేంద్రాన్ని కోరినట్లు వెల్లడించారు.



# హైడ్రాపై బీజేపీ-బీఆరెస్ కుట్రలు

## ప్రజల మద్దతు చూసి తప్పుడు ప్రచారం..
## నీట్‌పై కేంద్రం నిర్లక్ష్యం
## మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపణలు

హైదరాబాద్, నేటిధాత్రి:
హైడ్రాపై బీజేపీ, బీఆరెస్ పార్టీలు రాజకీయ కుట్రలు చేస్తున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న హైడ్రాకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తుండటాన్ని తట్టుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించడం ప్రజా విశ్వాసానికి నిదర్శనమన్నారు.

### కోర్టు తీర్పును గౌరవిస్తాం

హైడ్రాపై తుది తీర్పు ఇంకా వెలువడలేదని, ప్రభుత్వం న్యాయ ప్రక్రియను పూర్తిగా గౌరవిస్తుందని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. అయితే తీర్పు రాకముందే సామాజిక మాధ్యమాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారం జరుగుతోందని ఆరోపించారు.

### నీట్‌పై కేంద్రాన్ని నిలదీశారు

నీట్ పరీక్ష కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉందని, వారి ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమాలతోనే దేశవ్యాప్తంగా విద్యార్థుల నిరసనలు విస్తరించాయని పేర్కొన్నారు.

### మంత్రులపై నిర్ణయం అధిష్ఠానానిదే

రాష్ట్రంలో ఎవరు మంత్రులు కావాలన్నది కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తుందని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి యువత ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వాన్ని అందిస్తున్నారని అన్నారు.

## విద్యార్థులపై దమనకాండకు
# సమాధానం చెప్పాలి

- దాడులకు ఆదేశాలిచ్చింది ఎవరు?
- లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీసిన ప్రియాంక గాంధీ
- పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం వేయాలని డిమాండ్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనతో పాటు విద్యా వ్యవస్థలో సంస్కరణలు కోరుతూ ఆందోళన చేసిన విద్యార్థులపై జరిగిన

05 లో

# భూ వివాదాలకు శాశ్వత ముగింపు



- రాష్ట్రవ్యాప్తంగా భూముల రీ-సర్వే వేగవంతం
- గ్రామసభలతో అవగాహన.. గడువులోగా పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, నేటిధాత్రి:
భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం చేపట్టిన భూముల రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యంతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ గుర్తింపు కల్పించడమే రీ-సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

### 2,240 గ్రామాల్లో రీ-సర్వే

మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 2,240 గ్రామాల్లో రీ-సర్వే కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి, రైతులు, భూ యజమానులకు రీ--సర్వే ప్రయోజనాలను వివరించాలని అధికారులకు సూచించారు.

### క్షేత్రస్థాయిలోనే సమస్యల పరిష్కారం

రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని, కలెక్టర్లు స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ వారానికోసారి సమీక్షించాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు.

### ఆధునిక సాంకేతికతతో ఖచ్చితమైన హద్దులు

డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికతతో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ సంఖ్య కేటాయిస్తామని తెలిపారు. దీంతో భూ యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడి, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు.

### ప్రజా కోణంలోనే సర్వే

నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీ-సర్వే వేగంగా కొనసాగుతోందని, సర్వేకు ముందు పట్టాదారులకు నోటీసులు ఇవ్వడం, ప్రభుత్వ భూములకు గుర్తులు ఏర్పాటు చేయడం, గ్రామకంఠం హద్దులు ఖరారు చేసిన తర్వాతే సర్వే చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వారి సంతృప్తినే ప్రామాణికంగా తీసుకుని రీ--సర్వే పూర్తి చేయాలని సూచించారు.

## బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు
# తెలంగాణ బిడ్డ




- ఉదయ్ నాగరాజుకు కేటీఆర్ ఘన సన్మానం
- భారత్-యూకే సంబంధాల బలోపేతంలో ఆయన సేవలు కీలకం: కేటీఆర్
- రాజకీయ ప్రస్థానం తనకు స్ఫూర్తినిచ్చిందన్న ఉదయ్ నాగరాజు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణకు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయుడు, తొలిసారిగా బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన ఉదయ్ నాగరాజును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా సన్మానించారు. ఢిల్లీలో నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న కేటీఆర్..

04 లో

# లీక్స్‌పైనే శ్రద్ధ.. విద్యార్థులపై లేదా?

- కొత్త బిల్లులోనూ చిత్తశుద్ధి కనిపించడం లేదు: గొగోయ్
- ప్రధాన్‌ను తప్పించి మోదీని కాపాడారన్న అఖిలేశ్..
- ప్రతిపక్ష విమర్శలకు బీజేపీ ఎదురుదాడి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష సభ్యులు తీవ్ర

05 లో

## ధర్మేంద్ర శాఖ మార్పుపై
# ప్రచారం నిరాధారం

- ఊహాగానాలను ఖండించిన భాజపా..
- అసత్య ప్రచారాలను నమ్మొద్దని సూచన

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ముందు ఆయన శాఖను మార్చనున్నారనే ప్రచారం పూర్తిగా నిరాధారమని భాజపా స్పష్టం చేసింది. మరో శాఖ బాధ్యతలు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని తిరస్కరించడంతోనే ఆయన రాజీనామా చేశారనే వార్తలను పార్టీ కొట్టిపారేసింది.

05 లో

# హామీల అమలుకు కమిటీలే కీలకం



- ప్రభుత్వ హామీలు నెరవేరేలా పర్యవేక్షించాలి : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- శాసనసభ కమిటీలు నిష్పక్షపాతంగా పనిచేయాలి
- ప్రజల విశ్వాసాన్ని కాపాడేలా నైతిక విలువల కమిటీలు వ్యవహరించాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ కమిటీల పాత్ర అత్యంత కీలకమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ప్రభుత్వ

05 లో

# హెచ్ఎస్ఎస్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మన్ గంగారావుపై కేసు నమోదు..!

**ఫామ్‌ల్యాండ్ వెంచర్లపై వార్త రాసినందుకు అనుచరులతో బెదిరింపులకు దిగిన వైనం..!**

- ఫామ్‌ల్యాండ్ వెంచర్లపై వార్త రాసినందుకు అనుచరులతో బెదిరింపులకు దిగిన వైనం..!
- క్రైమ్ నెం.49/2026 గా నమోదు చేసిన నాగల్‌గిద్ద పోలీసులు..!
- BNS సెక్షన్లు 351(2), 352, 3(5) కింద కేసు..!
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ కాశీపురం రామకృష్ణ
- పాత్రికేయులపై బెదిరింపులు సహించేది లేదన్న పోలీసులు..!




నేటిధాత్రి, సంగారెడ్డి:
సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్, నాగల్ గిద్ద మండలం, మోర్గి పరిధిలో ఫామ్‌ల్యాండ్ వెంచర్లకు సంబంధించిన వార్తలు ప్రచురించిన నేపథ్యంలో పాత్రికేయులను బెదిరించారన్న ఆరోపణలపై హెచ్ఎస్ఎస్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మన్ సకలాబక్తుల గంగారావు ఎ1), రమేష్ (ఎ2) పై నాగల్‌గిద్ద పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైమ్ నెం.49/2026గా భారతీయ న్యాయ సంహిత BNS సెక్షన్లు 351(2), 352, 3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
ఫామ్‌ల్యాండ్ వెంచర్లపై ప్రచురితమైన వార్తల నేపథ్యంలో పాత్రికేయులను అనుచరులతో కలిసి బెదిరించారనే ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.
ఈ ఘటనపై నాగల్‌గిద్ద ఎస్ఐ కాశీపురం రామకృష్ణ మాట్లాడుతూ, చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. పాత్రికేయులను బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడడం, ఇతర చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.


FIRST INFORMATION REPORT

# కీలక బిల్లులపై మోదీ దిశానిర్దేశం



- ఎన్డీయే ఎంపీలతో పార్లమెంట్ వ్యూహాలపై చర్చ
- పేపర్ లీక్ నిరోధక బిల్లుపై ప్రత్యేక దృష్టి
- విపక్షాల వ్యూహాలను సమర్థంగా ఎదుర్కోవాలని సూచన

న్యూఢిల్లీ, నేటిధాత్రి: :
పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లులు, విపక్షాల వ్యూహాలను ఎదుర్కొనే విధానం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు దిశానిర్దేశం చేశారు.
మంగళవారం పార్లమెంట్ లైబ్రరీ భవనంలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ఎంపీలు సభా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రభుత్వ నిర్ణయాలకు మద్దతు ఇవ్వాలని సూచించారు.

**పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వ్యూహం**

లోక్‌సభలో ప్రవేశపెట్టిన ప్రజా పరీక్షల (సవరణ) బిల్లు--2026పై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. పరీక్ష పత్రాల లీకేజీలు, అక్రమాలను అరికట్టేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.
నేరాలకు పాల్పడిన వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే నిబంధనలతో పాటు వేగవంతమైన విచారణ కోసం ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు అంశంపై ఎంపీలకు వివరించారు.

# ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకోవాలి



**ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

వడ్డేపల్లి, నేటిధాత్రి:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు బాధ్యతతో వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రామకృష్ణ సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వడ్డేపల్లి అరవైవ వార్డు పరిధిలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పున్నం నాగరాజుతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు.

**తప్పులను వెంటనే సరిచేసుకోవాలి**

ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి



ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించి ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని కోరారు.

**సమన్వయంతో పనిచేయాలి**

బూత్ స్థాయి అధికారులు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నవీన్, సాజిద్, మీనా ప్రసాద్, స్వప్న, కమల్ కిషోర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంటిలేటర్‌పైనే పెద్ది సుదర్శన్ రెడ్డి

**యశోద ఆస్పత్రి హెల్త్ బులెటిన్ విడుదల**





- గుండెపోటుతో అత్యవసర చికిత్స.. నిపుణుల పర్యవేక్షణలో వైద్యం
- మెదడుకు ఆక్సిజన్ లోపం లక్షణాలు.. రేపు మరోసారి వైద్య పరీక్షలు

హైదరాబాద్, నేటిధాత్రి:
నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని యశోద ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నట్లు మంగళవారం విడుదల చేసిన ఆరోగ్య ప్రకటనలో వెల్లడించారు. భారీగా ఊపిరితిత్తుల రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల షాక్‌కు గురై గుండెపోటు వచ్చినట్లు వైద్యులు తెలిపారు. వరంగల్‌లోని రోహిణి ఆస్పత్రిలో అత్యవసర చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయనను సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు.

**45 నిమిషాల పాటు సీపీఆర్ చికిత్స**

పెద్ది సుదర్శన్ రెడ్డికి సుమారు 45 నిమిషాల పాటు గుండె పునరుద్ధరణ చికిత్స అందించి గుండె స్పందనను తిరిగి తీసుకొచ్చినట్లు వైద్యులు తెలిపారు. వరంగల్‌లోనే రక్తం గడ్డలను కరిగించే చికిత్స అందించినట్లు పేర్కొన్నారు.
ప్రస్తుతం ఆయనను అత్యవసర చికిత్స విభాగంలో నిపుణుల బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని వెల్లడించారు.

**రక్తపోటు, అవయవాల పనితీరు నిలకడగా..**

తక్కువ మోతాదులో మందులతో పెద్ది సుదర్శన్ రెడ్డి రక్తపోటు, ఇతర ముఖ్యమైన అవయవాల పనితీరు నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అయితే శ్వాసక్రియ మాత్రం ఇంకా వెంటిలేటర్ సహాయంతోనే కొనసాగుతోందని చెప్పారు.
ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి మాటలకు, నొప్పి ఉద్దీపనలకు ఆయన నుంచి ఆశించిన స్థాయిలో నాడీ సంబంధిత స్పందన కనిపించలేదని వైద్యులు పేర్కొన్నారు.

**రేపు మరోసారి నాడీ పరీక్షలు**

మెదడుకు ఆక్సిజన్ సరఫరా తగ్గినట్లు కొన్ని లక్షణాలు కనిపించాయని వైద్యులు తెలిపారు. 72 గంటల అనంతరం నాడీ సంబంధిత పునఃపరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
ఆ పరీక్షల అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు తెలియజేస్తున్నట్లు యశోద ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

# బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు తెలంగాణ బిడ్డ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణకు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయుడు, తొలిసారిగా బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన ఉదయ్ నాగరాజును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా సన్మానించారు. ఢిల్లీలో నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న కేటీఆర్.. ఉదయ్ నాగరాజుకు శాలువా కప్పి, ప్రత్యేక కరీంనగర్ ఫిలిగ్రీ జ్ఞాపికను అందజేశారు.
భారత్-యూకే సంబంధాల బలోపేతానికి ఉదయ్ నాగరాజు అందించిన సేవలు ప్రశంసనీయమని కేటీఆర్ అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా వివిధ రంగాల్లో ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

**ప్రవాస భారతీయులకు స్ఫూర్తి**

యూకే పౌరుడిగా స్థానిక రాజకీయాల్లో క్షేత్రస్థాయి నుంచి ఎదిగి హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ఎన్నిక కావడం ఉదయ్ నాగరాజు పట్టుదల, ప్రజాసేవకు నిదర్శనమని కేటీఆర్ అన్నారు. ఆయన ప్రస్థానం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువతకు, ముఖ్యంగా ప్రవాస భారతీయులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.
భారత్-యూకే సంబంధాలతో పాటు తెలంగాణకు సంబంధించిన వ్యాపారం, పెట్టుబడులు, వాణిజ్యం, సేవారంగాల అభివృద్ధిలో ఉదయ్ నాగరాజు కీలక పాత్ర పోషించాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

**కేటీఆర్ ప్రస్థానం స్ఫూర్తిదాయకం: ఉదయ్ నాగరాజు**

ఈ సందర్భంగా ఉదయ్ నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం నుంచి కేసీఆర్ నాయకత్వంలో సాగిన రాజకీయ ప్రస్థానం తనకు స్ఫూర్తినిచ్చిందన్నారు.




ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసి, ఉద్యోగాన్ని వదులుకుని ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన కేటీఆర్ ప్రయాణం తనను ఎంతో ప్రభావితం చేసిందని తెలిపారు. ఉన్నత విద్యావంతులు రాజకీయాల్లోకి వచ్చి ప్రజల కోసం పనిచేస్తే సమాజంలో సానుకూల మార్పు తీసుకురాగలరనే నమ్మకాన్ని కేటీఆర్ తన ప్రయాణంతో కల్పించారని అన్నారు.

**భారత్-యూకే బంధాలకు మరింత బలం**

వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, సమకాలీన రాజకీయాలపై కేటీఆర్‌కు ఉన్న దూరదృష్టి తనకు స్ఫూర్తినిచ్చిందని ఉదయ్ నాగరాజు పేర్కొన్నారు. తనను సన్మానించి అభినందించిన కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా పండ్ల సంఘం నూతన అధ్యక్షునిగా సాజిద్ పాషా ఎన్నిక



ములుగు, నేటిధాత్రి:
ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో పండ్ల సంఘం నూతన కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. మొత్తం 30 మంది సభ్యులతో కూడిన నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో ములుగు జిల్లా పండ్ల సంఘం అధ్యక్షునిగా సాజిద్ పాషా ఎన్నికయ్యారు. అలాగే ఇతర ముఖ్య బాధ్యతలకు ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్గ పైడిమల్ల రాజేష్ కోశాధికారి వర్కాపురం నూతన రాణి కార్యదర్శి ఎండీ వాలీ సహ కార్యదర్శి వనం మంజుల సంఘ శ్రేయస్సే నా ధ్యేయం: సాజిద్ పాషా ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు సాజిద్ పాషా మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించి సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘాన్ని మరిన్ని వినూత్న కార్యక్రమాలతో బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. పండ్ల వ్యాపారుల శ్రేయస్సు, సంఘ పురోగతే తన ముఖ్య ధ్యేయంగా భావించి శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, స్థానిక వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో నిఘా కెమెరాలదే కీలక పాత్ర

**మల్లారెడ్డిపల్లిలో ఎనిమిది నిఘా కెమెరాల ప్రారంభం.. ఒక్క నిఘా కెమెరా వంద మంది పోలీసులతో సమానం: సహాయ పోలీసు కమిషనర్ మాధవి**



వీణవంక, నేటిధాత్రి:
నేరాల నియంత్రణలో నిఘా కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఒక్క నిఘా కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని హుజురాబాద్ సహాయ పోలీసు కమిషనర్ మాధవి అన్నారు. వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో రూ.1.70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఎనిమిది నిఘా కెమెరాలను సోమవారం జమ్మికుంట గ్రామీణ వలయ పోలీసు అధికారి పులి వెంకట్, గ్రామ సర్పంచి కొలిపాక రజిత శ్రీనివాస్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ నిఘా కెమెరాల ఏర్పాటును వీణవంక పోలీసు స్టేషన్ అధికారి ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో చేపట్టారు.

**ప్రతి గ్రామంలో నిఘా కెమెరాలు అవసరం**

ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నిఘా కెమెరాల ఏర్పాటు కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేశామని, నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపులో ఇవి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. నిఘా కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను, గ్రామ ప్రజలను అభినందిస్తూ పోలీసు అధికారులు ఘనంగా సన్మానించారు. కెమెరాలను ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా గ్రామస్తులందరిపైనా ఉందని సూచించారు.

**పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల పాల్గొనడం**

కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొలిపాక రజిత శ్రీనివాస్, ఉప సర్పంచి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు కర్రె నాని, సుజాత కృష్ణ, కర్రె కొమురయ్య, గంధం ప్రశాంత్, కిన్నెర మల్లేష్, పంచాయతీ కార్యదర్శి సందీప్, దూలం సురేష్, బండారి రవి, సాయి, సందీప్, కర్రె శ్రీనివాస్, ఓంకార్, కనుకయ్య, సదయ్య, సంపత్, నరేష్, రమేష్, పూదరి కుమార్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైడ్రా దూకుడుకు హైకోర్టు కళ్లెం!






- చట్ట నిబంధనలు పాటించాల్సిందే.. కమిషనర్ తీరుపై తీవ్ర వ్యాఖ్యలు
- కూల్చివేతల్లో పారదర్శకత అవసరం
- పేదల ఇళ్లపై చర్యలు వద్దన్న న్యాయస్థానం

నేటిధాత్రి, డెస్క్ :
హైడ్రా పనితీరు, కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా మారాయి. ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణలో హైడ్రా చేపట్టిన చర్యలను ప్రజలు స్వాగతిస్తున్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా కూల్చివేతలు చేపట్టడం విమర్శలకు దారితీసింది.
ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ లక్ష్యంతో గత ఏడాది జూలైలో జీవో 99 ద్వారా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఫోర్స్ (హైడ్రా)ను ఏర్పాటు చేశారు. ఏడాది కాలంలో అనేక ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలను తొలగించినప్పటికీ, నోటీసులు లేకుండా కూల్చివేతలు చేపట్టడం సంస్థకు చెడ్డపేరు తెచ్చిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**63 కోర్టు ధిక్కరణ కేసులపై ఆగ్రహం**

హైడ్రా చర్యలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా హైకోర్టు పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసింది. తాజాగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కొనసాగించడంపై పునరాలోచించాలని ప్రభుత్వ ప్రధాన
కార్యదర్శికి సూచించడం చర్చనీయాంశమైంది.
కోర్టు ఆదేశాలను గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేసిన న్యాయస్థానం, ఉన్నత స్థాయి అధికారి పదేపదే కోర్టు ధిక్కరణకు పాల్పడటం సరికాదని పేర్కొంది.

**కూల్చివేతలపై గతంలోనూ హెచ్చరికలు**

హైడ్రా చర్యలపై గతంలోనూ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. చట్టపరమైన ప్రక్రియ పాటించకుండా రాత్రి వేళల్లో కూల్చివేతలు చేపట్టడాన్ని ప్రశ్నించింది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవడం సరికాదని స్పష్టం చేసింది. కూకట్‌పల్లిలో నిర్మాణాల కూల్చివేత వ్యవహారంలో హైడ్రా తీరుపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలు అమల్లో ఉన్న సమయంలోనూ కూల్చివేతలు ఎలా చేపట్టారని ప్రశ్నించింది.

**చట్టబద్ధంగా ముందుకు సాగాలి**

హైడ్రా లక్ష్యం జలవనరులు, ప్రభుత్వ ఆస్తులను రక్షించడమే అయినప్పటికీ, ఆ ప్రక్రియలో చట్ట నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా, ముఖ్యంగా పేదల నివాసాల విషయంలో మానవీయ కోణంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి



**కోదాడ, నేటిధాత్రి:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. మంగళవారం కోదాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఆయన తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన విద్య అందించాలని ఆదేశించారు. అనంతరం బాలాజీ నగర్‌లోని డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులపై అధికారులతో సమీక్షించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ సంతోష్ కిరణ్, హౌసింగ్ ఏఈ జెఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బకాయి బిల్లుల కోసం గ్రామపంచాయతీకి తాళం



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన పనులకు సంబంధించిన నిధులు గ్రామపంచాయతీ ఖాతాలో జమ అయినప్పటికీ, పాలకవర్గం, గ్రామ కార్యదర్శి బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. గ్రామాభివృద్ధి కోసం సొంత నిధులతో పనులు చేయించామని, ఇప్పటికీ బిల్లులు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనతో కొంతసేపు గ్రామపంచాయతీ కార్యకలాపాలు నిలిచిపోయాయి.

## ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులను సకాలంలో అందించేందుకు కుట్టు పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కుట్టు కేంద్రాలను ఆయన పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి దుస్తుల తయారీ పురోగతిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి కొలతలకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలతో దుస్తులు కుట్టాలని, పనుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సూచించారు. మహిళా సంఘాలు ప్రభుత్వ ఉపాధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సుభాష్, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గోపాలపూర్‌లో విలీనం చేయాలని వినతి



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామాన్ని గోపాలపూర్ గ్రామపంచాయతీలో విలీనం చేయాలని గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ముచినిపర్తి గ్రామపంచాయతీ పరిధిలో ఉండటంతో ప్రజలు 13 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ప్రభుత్వ సేవలు పొందాల్సి వస్తోందని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. వినతిని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి గ్రామాన్ని గోపాలపూర్ గ్రామపంచాయతీలో విలీనం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దొడ్డి కిష్టయ్య, దొబ్బెట రమేష్, కామిడి రత్నాకర్ రెడ్డి, పుల్ల మల్లయ్య, దొబ్బెట రవి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే వెంకట్రావు సమీక్ష



**చర్ల, నేటిధాత్రి:** చర్ల మండల అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు కండువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 20 మందికి కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు



**చర్ల, నేటిధాత్రి:** చర్ల గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను మండలంలోని 20 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పిస్తోందని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కోహిర్ మున్సిపాలిటీకి సిబ్బంది నియామకం కోరిన చైర్మన్ అశోక్



జహీరాబాద్, నేటిధాత్రి: కోహిర్ నూతన మున్సిపాలిటీలో అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అశోక్ మాట్లాడుతూ సిబ్బంది కొరత కారణంగా అభివృద్ధి పనులు ఆశించిన వేగంతో సాగడం లేదని వివరించారు. దీనిపై సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి సానుకూలంగా స్పందించి, సాధ్యమైనంత త్వరగా సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుని కోహిర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గురుపౌర్ణమి సందర్భంగా సాయి మందిరంలో విశేష పూజలు



**కోదాడ, నేటిధాత్రి:** మండలంలోని నల్లబండగూడెం గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా మంగళవారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, అభిషేకాలు, మండపారాధన, సుదర్శన హోమం, మహా హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 10 వేల మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో శరభేశ్వరరావు, ఏదులాపురం శ్రీనివాసరావు, ఆదినారాయణ, ముండ్రా రంగారావు, ముండ్రా రామారావు, అర్చకుడు సాయి శర్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంజమ్మ పరీక్ష వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** దండేపల్లి మండలానికి చెందిన పదో తరగతి విద్యార్థిని అంజమ్మ సప్లిమెంటరీ పరీక్ష వ్యవహారంలో తప్పుడు నివేదికలు సమర్పించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్బీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ, పరీక్ష రాసిన విద్యార్థినిని గైర్హాజరైనట్లు పేర్కొనడం, అనంతరం తప్పుడు ప్రకటనలు విడుదల చేయడం బాధ్యతారాహిత్యమన్నారు. క్షేత్రస్థాయి విచారణలో విద్యార్థిని పరీక్ష రాసినట్లు నిర్ధారణై మెమో జారీ అయినప్పటికీ ఆమెను మానసిక వేదనకు గురిచేశారని ఆరోపించారు. పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్, కోఆర్డినేటర్, ఇన్విజిలేటర్, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నమోదైన కేసులను ఎత్తివేసి, విద్యార్థిని చదువుకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని తల్లి, జిల్లా అధ్యక్షుడు జతిన్, నాయకులు ఈశ్వర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా పండ్ల సంఘం అధ్యక్షుడిగా సాజిద్ పాషా ఎన్నిక



**ములుగు, నేటిధాత్రి:** ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో 30 మంది సభ్యులతో కూడిన జిల్లా పండ్ల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సాజిద్ పాషా, ఉపాధ్యక్షుడిగా పైడిమల్ల రాజేష్, కార్యదర్శిగా ఎండీ వాలీ, సహాయ కార్యదర్శిగా వనం మంజుల, కోశాధికారిగా వర్కాపురం నూతన రాణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సాజిద్ పాషా మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పండ్ల వ్యాపారుల సంక్షేమం, సంఘ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానిక వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ



**మేళ్లచెరువు, నేటిధాత్రి:** సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మంగళవారం మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ చేశారు. ముందుగా స్థానిక శివాలయాన్ని సందర్శించిన ఆయన, మహాశివరాత్రి జాతర భద్రతా ఏర్పాట్లపై ఆలయ సిబ్బందితో చర్చించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో రికార్డులు, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరును సమీక్షించి ప్రజా ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని సూచించారు. స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ఎస్పీ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలు, అంతర్రాష్ట్ర సరిహద్దు ఉన్న ప్రాంతం కావడంతో అక్రమ కార్యకలాపాల నియంత్రణకు కట్టుదిట్టమైన నిఘా, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. డోర్‌స్టెప్ ఎఫ్ఐఆర్ సేవల ద్వారా బాధితులకు త్వరితగతిన సేవలు అందిస్తున్నామని, నాణ్యమైన దర్యాప్తుతో నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై నవీన్ కుమార్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణానికి ముందుకు రావాలి



**గణపురం, నేటిధాత్రి:** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు, గ్రామస్థులు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అప్పయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఎలుకపెల్లి రమేష్ పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ద్వారా ఫార్మ్ పాండ్లు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ గుంతల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## విద్యార్థులపై దమనకాండకు సమాధానం చెప్పాలి

- దాడులకు ఆదేశాలిచ్చింది ఎవరు?..
- లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీసిన ప్రియాంక గాంధీ....
- పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం వేయాలని డిమాండ్....

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనతో పాటు విద్యా వ్యవస్థలో సంస్కరణలు కోరుతూ ఆందోళన చేసిన విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ సభ్యురాలు ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఆమె మాట్లాడుతూ, విద్యార్థులపై దాడి చేయాలని ఎవరు ఆదేశించారో వెల్లడించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ప్రశ్నించారు. టియర్ గ్యాస్, పెల్లెట్ తుపాకుల వినియోగానికి కారణమేంటని నిలదీశారు. యువత ఆవేదనను పట్టించుకోవడం లేదు దేశ యువతలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొందని ప్రియాంక గాంధీ అన్నారు. యువత ఆలోచనలు, సమస్యలను కేంద్రం పట్టించుకోవడం లేదని, విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, ఈ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌లతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోంది ప్రశ్నపత్రాల లీకేజీల కారణంగా వేలాది మంది విద్యార్థులు మానసికంగా కుంగిపోతున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీలకు కారణమైన మాఫియాను నిర్మూలించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటివరకు అనేకసార్లు ప్రశ్నపత్రాలు లీకైనప్పటికీ బాధ్యులపై సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. విద్యా రంగంపై కేంద్ర వైఖరిని తప్పుబట్టిన ప్రియాంకప్రతి ఏడాది విద్యాశాఖకు కేటాయింపులు తగ్గిస్తున్నారని, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. దేశంలో పరీక్షల వ్యవస్థ పూర్తిగా విఫలమైందని పేర్కొంటూ, యువత ఏం కోరుకుంటోందో ప్రధాని నరేంద్ర మోదీ అర్థం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకుండా పారదర్శకమైన పరీక్షల వ్యవస్థను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం

- దోషులకు పదేళ్ల జైలు.. రూ.10 కోట్ల జరిమానా....
- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో మంత్రి జితేంద్ర సింగ్....

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** ప్రశ్నపత్రాల లీకేజీలను శాశ్వతంగా అరికట్టడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకొచ్చిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. మంగళవారం లోక్‌సభలో బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, ఈ చట్టం దేశ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంచడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని చెప్పారు. వ్యవస్థాగత నేరాలకు చెక్ దేశవ్యాప్తంగా ప్రశ్నపత్రాల లీకేజీలు వ్యవస్థాగత నేరాలుగా మారాయని, గతంలో జరిగిన పలు ఘటనలపై అప్పటి ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని జితేంద్ర సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఆరఆర్‌బీ, ఎయిమ్స్‌తో పాటు పలు ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల ప్రశ్నపత్రాలు లీకయ్యాయని గుర్తు చేశారు. 1992, 2010లో సంస్కరణల ప్రయత్నాలు జరిగినప్పటికీ అవి అమలుకు నోచుకోలేదన్నారు. 2010లో జాతీయ పరీక్షల సంస్థ ఏర్పాటు ప్రతిపాదనను కూడా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. నీట్ ఘటన తర్వాత కఠిన చర్యలు ఇటీవల నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. ప్రవేశ పరీక్షల చట్టానికి సవరణలు తీసుకొచ్చి లీకేజీలను పూర్తిగా అరికట్టేలా బిల్లును రూపొందించినట్లు చెప్పారు. విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఈ బిల్లు నిదర్శనమన్నారు. కఠిన శిక్షలు.. వేగవంతమైన విచారణ ప్రశ్నపత్రాల లీకేజీలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచినట్లు జితేంద్ర సింగ్ వెల్లడించారు. దోషులకు గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అలాగే లీకేజీ కేసుల విచారణ కోసం ప్రత్యేక వేగవంత న్యాయస్థానాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ చట్టంతో ప్రశ్నపత్రాల లీకేజీలకు అడ్డుకట్ట పడటంతో పాటు విద్యార్థుల్లో పరీక్షలపై విశ్వాసం మరింత పెరుగుతుందని మంత్రి జితేంద్ర సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రీల్స్‌పైనే శ్రద్ధ.. విద్యార్థులపై లేదా?

- కొత్త బిల్లులోనూ చిత్తశుద్ధి కనిపించడం లేదు: గొగోయ్...
- ప్రధాన్‌ను తప్పించి మోదీని కాపాడారన్న అఖిలేశ్..
- ప్రతిపక్ష విమర్శలకు బీజేపీ ఎదురుదాడి....

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష సభ్యులు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రశ్నపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా విద్యార్థులు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తుంటే ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం సామాజిక మాధ్యమాల ప్రచారంపైనే దృష్టి సారించారని కాంగ్రెస్ సభ్యుడు గౌరవ్ గొగోయ్ ఆరోపించారు. 2024లో తీసుకొచ్చిన చట్టం సమర్థంగా ఉంటే నీట్ ప్రశ్నపత్రం లీక్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. కొత్త బిల్లులోనూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే చిత్తశుద్ధి కనిపించడం లేదని విమర్శించారు. పరీక్షల సంస్కరణలు కంటితుడుపు చర్యలే ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గొగోయ్ ఆరోపించారు. 2024లో జరిగిన నీట్ లీక్ సమయంలో అప్పటి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, లీక్ జరగలేదంటూ ప్రభుత్వం వాస్తవాలను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించిందన్నారు. పరీక్షల సంస్కరణల పేరుతో ప్రభుత్వం కేవలం కంటితుడుపు చర్యలకే పరిమితమైందని, విద్యార్థుల ఆందోళనల ఫలితంగానే కొత్త బిల్లును తీసుకురావాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. మోదీని కాపాడేందుకే ప్రధాన్‌ను తప్పించారు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తప్పించి ప్రధానమంత్రి మోదీపై విమర్శలు రాకుండా బీజేపీ ప్రయత్నించిందని ఆరోపించారు. ప్రభుత్వాన్ని తమ డిమాండ్లు అంగీకరించేలా చేసిన యువత పోరాటాన్ని అభినందించారు. కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాల విద్యా హక్కులను నిర్వీర్యం చేస్తోందని, అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు. ప్రతిపక్ష ఆరోపణలను తిప్పికొట్టిన బీజేపీ ప్రతిపక్ష సభ్యుల విమర్శలకు బీజేపీ సభ్యురాలు బన్సూరీ స్వరాజ్ సమాధానమిచ్చారు. యూపీఏ ప్రభుత్వ హయాంలోనే 2014కు ముందు 22 సార్లు ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగాయని గుర్తు చేశారు. ఇప్పుడు రాజీనామాలు కోరుతున్న కాంగ్రెస్ నేతలు అప్పట్లో ఎందుకు అదే డిమాండ్ చేయలేదని ప్రశ్నించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం అవసరమైన సంస్కరణలు చేపడుతోందని ఆమె స్పష్టం చేశారు.

## ధర్మేంద్ర శాఖ మార్పుపై ప్రచారం నిరాధారం

- ఊహాగానాలను ఖండించిన భాజపా.. అసత్య ప్రచారాలను నమ్మొద్దని సూచన...

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ముందు ఆయన శాఖను మార్చనున్నారనే ప్రచారం పూర్తిగా నిరాధారమని భాజపా స్పష్టం చేసింది. మరో శాఖ బాధ్యతలు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని తిరస్కరించడంతోనే ఆయన రాజీనామా చేశారనే వార్తలను పార్టీ కొట్టిపారేసింది. గందరగోళం సృష్టించే ప్రయత్నమే ఈ అంశంపై భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ధర్మేంద్ర ప్రధాన్ మంత్రిత్వ శాఖను మార్చాలనే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ చేయలేదని స్పష్టం చేశారు. ప్రచారంలో ఉన్న కథనాలన్నీ కల్పితమైనవేనని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలి సంచలనాల కోసం అసత్య వార్తలను వ్యాప్తి చేయడం సరికాదని సంబిత్ పాత్ర అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. కాగా, నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటన నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ జూలై 25న కేంద్ర మంత్రివర్గానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

## వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ వార్షిక తనిఖీ మొక్కల నాటకం

- మల్లారెడ్డిపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం...



**వీణవంక,నేటిధాత్రి:** వీణవంక పోలీస్ స్టేషన్‌లో సహాయ పోలీస్ కమిషనర్ హుజురాబాద్ ఏసిపి వి.మాధవి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని నేరాల రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డులు, మాల్ఖానా, శాంతిభద్రతల పరిస్థితి, ప్రజలకు అందిస్తున్న సేవలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో హరితహారం



కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని ఏసీపీ గారు పేర్కొన్నారు. అనంతరం వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ భద్రతను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏసీపీ గారు ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, ప్రజల భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణ మరియు అత్యవసర పరిస్థితుల్లో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు జరగాలని పిలుపునిచ్చారు. పోలీసులకు ప్రజలు సహకరిస్తే శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్,వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి , పోలీసు అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హామీల అమలుకు కమిటీలే కీలకం

- ప్రభుత్వ హామీలు నెరవేరేలా పర్యవేక్షించాలి: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- శాసనసభ కమిటీలు నిష్పక్షపాతంగా పనిచేయాలి
- ప్రజల విశ్వాసాన్ని కాపాడేలా నైతిక విలువల కమిటీలు వ్యవహరించాలి

**హైదరాబాద్, నేటిధాత్రి:** పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ కమిటీల పాత్ర అత్యంత కీలకమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ప్రభుత్వం సభలో ఇచ్చిన హామీలు అమలయ్యేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత హామీల అమలు కమిటీపై ఉందని స్పష్టం చేశారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో మంగళవారం హామీల అమలు కమిటీ, నియమాల కమిటీ, నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. శాసనసభ చట్టాల రూపకల్పనతో పాటు సభ్యుల ప్రవర్తన, నిబద్ధత, వ్యవహార శైలితో కూడా ప్రజల విశ్వాసాన్ని పొందుతుందని స్పీకర్ పేర్కొన్నారు. రాగద్వేషాలకు అతీతంగా, పారదర్శకంగా కమిటీలు పనిచేయాలని సూచించారు. రూల్స్ బుక్‌పై సమీక్ష అవసరం: శ్రీధర్ బాబు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. శాసనసభ నిర్వహణకు నియమ నిబంధనలు కీలకమని అన్నారు. సభ్యులకు మొదటగా అందించేది రూల్స్ బుక్ అని, దానికి అనుగుణంగానే సభ నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. శాసనసభను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కలిసి నూతన నిబంధనల రూపకల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇతర రాష్ట్రాల శాసనసభల పనితీరును అధ్యయనం చేసి ఉత్తమ విధానాలను అమలు చేయాలని కోరారు. సభ గౌరవం కాపాడటమే లక్ష్యం నైతిక విలువల కమిటీ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంచేలా పనిచేయాలని శ్రీధర్ బాబు అన్నారు. కమిటీ నిర్ణయాలు పారదర్శకంగా ఉండి తెలంగాణ శాసనసభ దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సమావేశాల్లో హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణ, నియమాల కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, నైతిక విలువల కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల దరఖాస్తులను డివిజన్ జెఎసి కి అందజేత:

**కేసముద్రం, నేటిధాత్రి:**
కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల జాబితా కోసం మొదటి విడతలో దరఖాస్తు చేసుకున్న 63 మంది ఉద్యమకారుల దరఖాస్తులను మహబూబాబాద్ డివిజన్
జేఏసీ కన్వీనర్ డాక్టర్ డోలి సత్యనారాయణకు మంగళవారం మహబూబాబాద్ లో అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిఖార్సైన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా, ప్రతి ఒక్క ఉద్యమకారుడికి



250 చదరపు గజాల స్థలము మరియు నెలకు 25 వేల రూపాయల ఫించన్ ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల అధ్యక్షులు చాగంటి కిషన్, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, ఉద్యమకారులు కీర్తి సమ్మయ్య, జనిగల పరమేశ్వర్, తరాల విజయ్ పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన

**పరకాల, నేటిధాత్రి:**
వర్షాభావ పరిస్థితుల్లో వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సూచించారు. కామారెడ్డిపల్లి రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ వంటి పంటలు సాగు చేయాలని, వర్షపు నీటిని సంరక్షించేందుకు ఫామ్ పాండ్ల ఏర్పాటు ఉపయోగకరమని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# ఎస్టీపీపీ డిస్పెన్సరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఎంఓ

**జైపూర్, నేటిధాత్రి:** సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ కుమార్ మంగళవారం ఎస్టీపీపీ డిస్పెన్సరీని ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో పీరియాడికల్ మెడికల్ ఎగ్జామినేషన్‌తో పాటు అవసరమైన వైద్య పరీక్షలను ఎస్టీపీపీ డిస్పెన్సరీలోనే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిస్పెన్సరీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కుల వివక్ష నిర్మూలనకు ఐక్యంగా పోరాడాలి

**చిట్యాల, నేటిధాత్రి:** కుల వివక్ష, అంటరానితనం లేని సమసమాజ నిర్మాణానికి అందరూ ఐక్యంగా పోరాడాలని అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. చిట్యాల మండలం చల్లగరిగే గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కులమతాలకు అతీతంగా యువత సంఘంలో చేరాలని కోరారు. కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మల్లయ్య యాదవ్ ధర్నా

**అనంతగిరి, నేటిధాత్రి:**
అనంతగిరి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మంగళవారం సందర్శించి రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందడం లేదని ఆరోపించారు. అనంతరం సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి రైతులతో సమావేశమయ్యారు. కోదాడ నియోజకవర్గ చెరువులు నింపడంలో ప్రభుత్వం, నీటిపారుదల శాఖ విఫలమైందని విమర్శిస్తూ, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల తరఫున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# రైతు నేస్తంతో వ్యవసాయానికి సాంకేతికత జోడింపు

**సూర్యాపేట, నేటిధాత్రి:** వ్యవసాయాన్ని సులభతరం చేసి లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం సాంకేతికతను వ్యవసాయ రంగానికి అనుసంధానిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి, ఉద్యానవన పంటలు సాగు చేయాలని, పంట మార్పిడి విధానాలను పాటించాలని రైతులకు సూచించారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు నేరుగా రైతులకు చేరుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని నడిగూడెం రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ఉత్తమ రైతులు, వ్యవసాయ అధికారులను సన్మానించారు.



# పని వేళల్లోనే వెటర్నరీ ఆసుపత్రికి తాళం

▶▶సిబ్బంది ఫోన్ నంబర్లు కూడా లేవు..అధికారుల తీరుపై బీజేపీ మండల అధ్యక్షుడు మహేందర్ యాదవ్ ఆగ్రహం.

**మల్లంపల్లి, నేటిధాత్రి:** ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పని వేళల్లోనే మల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రికి తాళం వేసి ఉండటంపై బీజేపీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఆయన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.. పశువులకు వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆస్పత్రి పని వేళల్లోనే మూసి ఉండటం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పశువులు అనారోగ్యానికి గురైతే రైతులు, పశుపాలకులు ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రి వద్ద విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది పేర్లు, వారి సంప్రదింపు నంబర్లు, అత్యవసర సేవల కోసం ఫోన్ నంబర్లు, పని వేళల వివరాలను కూడా ప్రదర్శించకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని విమర్శించారు. కనీస సమాచారం అందుబాటులో లేకపోవడంతో అత్యవసర సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు ఘటనపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రుల్లో పని వేళలు, వైద్యులు--సిబ్బంది వివరాలు, అత్యవసర సంప్రదింపు నంబర్లను స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్లంపల్లి మండల ఉపాధ్యక్షులు కొండ యుగేందర్, బండి బాబు, జనరల్ సెక్రటరీ ఎండిగ రాజు, కార్యదర్శి పోతరాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు నేస్తం 100వ ఎపిసోడ్.. రైతుల సన్మానం



కేసముద్రం, నేటిధాత్రి: తెలంగాణ ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమం 100వ ఎపిసోడ్‌ను కేసముద్రం రైతు వేదికలో వీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి క్రమం తప్పకుండా హాజరై శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తున్న అభ్యుదయ రైతులు ఘంట దామోదర్ రెడ్డి, పెరటి వెంకట్రాం నరసయ్యలను మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆరుతడి పంటల ప్రోత్సాహంలో భాగంగా రైతులకు రాయితీపై పెసర, కంది విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నాణ్యతతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి



**కోదాడ, నేటిధాత్రి:** కోదాడలో నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులను హెచ్చరించారు. రోగులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గర్భిణులకు సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి అవసరమైన పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆస్పత్రి సేవలు వినియోగించుకోవాలి



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మందమర్రి ఏరియా సింగరేణి ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి చీఫ్ మెడికల్ అధికారి డా. కిరణ్ రాజ్ సూచించారు. మంగళవారం ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్యులు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డీవైసీఎంఓ డా. మధుకుమార్, పర్సనల్ ఆఫీసర్ మదర్ సాహెబ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలతో రైతులు లాభపడాలి



**మంచిర్యాల, నేటిధాత్రి:** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు వరికి బదులుగా తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లాభపడాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం కాసిపేట, తాండూర్ మండలాల్లో పర్యటించిన ఆయన రాయితీ విత్తనాలు, ఎరువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం కస్తూరిబా పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ద్వారకాపురంలో భూముల రీ-సర్వే ప్రక్రియను సమీక్షిస్తూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా పారదర్శకంగా రికార్డులు రూపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన ఎండీ జాఫర్



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన ఎండీ జాఫర్ మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజేంగి నందయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సైఫుద్దీన్, జుబేర్, ఉబేద్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో బాదం నవీన్ జన్మదిన వేడుకలు

**వనపర్తి, నేటిధాత్రి:**
ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో మంగళవారం లక్ష్మీ భవన్ గెస్ట్ హౌస్‌లో వర్తక సంఘం ఆధ్వర్యంలో బాదం నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్తక సంఘం అధ్యక్షుడు పాదాభి సుమన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అయోధ్యలో జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు సహకరించిన వర్తక సంఘం సభ్యులకు బాదం నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కొట్ర రామకృష్ణ, దోమ శివ, వై. వెంకటేష్, బొడ్డు శంకర్, బచ్చు వెంకటేష్, పోలిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పీకే ఓసీ డీప్ ప్రాజెక్టు సింగరేణికే కేటాయించాలి

▶▶అప్పాని శ్రీనివాస్....



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మణుగూరు పీకే ఓసీ డీప్ ప్రాజెక్టును సింగరేణికి కేటాయించకుండా జెన్‌కో ద్వారా టెండర్ల ప్రక్రియ చేపట్టడం సంస్థ ప్రయోజనాలకు విరుద్ధమని ఎస్‌సీఎంకేఎస్--బీఎంఎస్ అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్ విమర్శించారు. ప్రాజెక్టును సింగరేణికే అప్పగిస్తే మణుగూరు ప్రాంతంలో దీర్ఘకాలిక ఉపాధి, ఉత్పత్తి, అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సింగరేణి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంజమ్మ పరీక్ష వివాదం: బాధ్యులపై చర్యలకు పీడీఎస్ యూ డిమాండ్

**మంచిర్యాల, నేటిధాత్రి:** దండేపల్లి మండలానికి చెందిన పదో తరగతి విద్యార్థిని సిద్ధి అంజమ్మ పరీక్ష వ్యవహారంలో తప్పుడు నివేదికలు సమర్పించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని, బాధ్యులందరినీ విధుల నుంచి సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ..సప్లిమెంటరీ పరీక్ష రాసిన విద్యార్థినిని పరీక్షకు గైర్హాజరైనట్లు చూపించడం అత్యంత బాధాకరమని అన్నారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టకుండానే జిల్లా విద్యాశాఖ ఇన్‌చార్జి అధికారి అధికారిక ప్రకటన విడుదల చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థినికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో విద్యార్థిని తల్లి సిద్ధి మల్లేశ్వరి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్, తెలుగు ప్రభ విలేకరి అనీష్, దండేపల్లి ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్‌లపై కేసులు నమోదు చేయడం సరైన చర్య కాదన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులను కలిసిన అనంతరం జరిగిన క్షేత్రస్థాయి విచారణలో విద్యార్థిని పరీక్ష రాసినట్లు నిర్ధారణ కావడంతో మెమో కూడా జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ పరీక్ష కేంద్రంలో జరిగిన తప్పిదాన్ని కప్పిపుచ్చేందుకు విద్యార్థిని పరీక్ష రాయలేదని పేర్కొనడం వల్ల ఆమె తీవ్ర మానసిక వేదనకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్ర ప్రధాన పర్యవేక్షకుడు, సమన్వయకర్త, పరీక్షా గది పర్యవేక్షకుడు, శాఖాధికారి, అలాగే క్షేత్రస్థాయి విచారణ లేకుండానే తప్పుడు ప్రకటన విడుదల చేసిన జిల్లా విద్యాశాఖ ఇన్‌చార్జి అధికారిపై కఠిన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని సిద్ధి అంజమ్మ, ఆమె తల్లి మల్లేశ్వరి, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్, పట్టణ అధ్యక్షుడు కె. కార్తీక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించిన రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట, నేటిధాత్రి:**
తీవ్ర అస్వస్థతకు గురై సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి, వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను పెద్ది భార్య పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ మనోధైర్యంతో ఉండాలని సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని రాణా ప్రతాప్ రెడ్డి ఆకాంక్షించారు. ఆయన వెంట అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షుడు సైపా సురేష్, దయాకర్, తదితరులు ఉన్నారు.



# ఫ్లెక్సీల వ్యవహారంతో సర్పంచ్--ఉపసర్పంచ్ మధ్య వివాదం

**మల్లాపూర్, నేటిధాత్రి:** మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ పంచాయతీలో ఫ్లెక్సీల ఏర్పాటు అంశం సర్పంచ్, ఉపసర్పంచ్ మధ్య వివాదానికి దారితీసింది. గ్రామ పంచాయతీ అనుమతి తీసుకుని నిర్ణీత రుసుము చెల్లించిన తర్వాతే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలనే తీర్మానం అమల్లో ఉండగా, ఉపసర్పంచ్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించేందుకు సర్పంచ్ చర్యలు చేపట్టడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో గ్రామంలో రాజకీయంగా చర్చనీయాంశమైంది. వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పరకాల నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం

▶▶ఎస్ఐఆర్ విజయానికి కృషి చేసిన అధికారులకు ఆర్‌డీఓ సన్మానం...

**పరకాల, నేటిధాత్రి:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో 104 పరకాల శాసనసభ
నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం పట్ల పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి డిఎస్. వెంకన్న హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, బీఎల్‌వో సూపర్వైజర్లు, బూత్ లెవల్ ఆఫీసర్లు మరియు ఎన్నికల సిబ్బందిని ఘనంగా సన్మానించి అభినందించారు.
ఈ సందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో, అంకితభావంతో పనిచేయడం వల్లే ఈ విశిష్ట ఫలితం సాధ్యమైందన్నారు. ఇదే సేవా స్ఫూర్తితో భవిష్యత్తులో భారత ఎన్నికల సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో అధికారులు, సిబ్బంది చూపిన నిబద్ధత, కృషి ప్రశంసనీయమని పేర్కొంటూ సన్మానితులందరికీ ఆర్‌డీఓ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, పరకాల నియోజకవర్గ పరిధిలోని సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, బీఎల్‌వో సూపర్వైజర్లు, బూత్ లెవల్ ఆఫీసర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

**మంచిర్యాల, నేటిధాత్రి:** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. లక్షెట్టిపేట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డిజిటలైజేషన్‌లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మందమర్రిలోని రైస్ మిల్లులను సందర్శించి పెండింగ్ సీఎంఆర్‌ను సకాలంలో ప్రభుత్వానికి అప్పగించాలని మిల్లర్లకు సూచించారు.



# కూరగాయల సాగుతో అధిక లాభాలు

▶▶కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
సాంప్రదాయ పంటలతో పోలిస్తే కూరగాయలు, అంతర పంటల సాగు రైతులకు అధిక లాభదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.
మంగళవారం బసవరాజుపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరికి బదులుగా తక్కువ నీటితో పండే పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. యాదగిరి, మార్త రమేష్, బోర రాజయ్య పొలాల్లో కూరగాయలు, అంతర పంటల సాగును పరిశీలించి దిగుబడి, మార్కెటింగ్ అవకాశాలపై రైతులతో మాట్లాడారు. కూరగాయల సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని, ఇతర రైతులు కూడా ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఉద్యాన, వ్యవసాయ శాఖలు రైతులకు సాంకేతిక సలహాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం రైతుల వద్ద నుంచి కూరగాయలు కొనుగోలు చేసి, సాగు విధానాన్ని ఇతర రైతులకు పరిచయం చేసేందుకు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి తిరుపతి, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# గురుపూర్ణిమా మహోత్సవ భక్తులకు ఆహ్వానము.



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలంలోని శ్రీ కేతకి సంగన బసవ వీరేశ్వర ఆశ్రమము నందు శ్రీ వీరేశ్వర శివచార్య మహాస్వామి వారి సంస్థాన న మఠం - ధనశ్రీ గురుబ్రహ్మ గురుర్విష్ణు. గురుదేవో మహేశ్వర గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమ తేది. 29-07-2026 బుధవారం రోజున స్వస్తశ్రీ పరాభవ నమ సం॥ర నీజ అషాడ శుద్ధపౌర్ణిమి రోజున ఉ॥7.30 రుద్రభిశఖం 8.30 హోమము 10.30 ని॥ గురు పాద పూజా మహోత్సవము సందర్భమున శ్రీ ష.బ్ర 108 వీరేశ్వర శివచార్య మహాస్వామి హీరేమఠ్ దనసిరి శ్రీ కేతకి సంగన బసవ వీరేశ్వర ఆశ్రమము కుప్పనగర్ వద్ద కార్యక్రమం జరుగును తదాపరి 12.30 ని॥ నుండి ప్రవచాన కార్యక్రమలకు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులు అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ధనశ్రీ గురుబ్రహ్మ ఆశీర్వాదం తీసుకోవాలన్నారు,

# కోర్కిశాలలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్

## వాహనాల తనిఖీలు, డ్రగ్స్ మరియు రోడ్ సేఫ్టీపై అవగాహన..



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కోర్కిశాల గ్రామంలో సోమవారం మొగుళ్ళపల్లి చిట్యాల్ టేకుమట్లసర్కిల్ పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. స్థానిక ఎస్ఐ ముప్పు సురేష్ ఆధ్వర్యంలో సర్కిల్ సిబ్బంది మరియు TGSP బృందం కలిసి గ్రామంలోని కూడళ్ల వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు మరియు నంబర్ ప్లేట్లు లేని వాహనాలను పోలీసులు పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. తనిఖీల అనంతరం గ్రామస్తులతో ఎస్ఐ ముప్పు సురేష్ సమావేశమయ్యారు. యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి వివరించి, డ్రగ్స్ వల్ల కుటుంబాలు ఎలా నాశనమవుతాయో తెలియజేశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అదే సమయంలో రహదారి భద్రతపై కూడా అవగాహన కల్పించారు. హెల్మెట్ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనం నడపవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. "గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఇలాంటి సర్చ్ ఆపరేషన్లు క్రమం తప్పకుండా నిర్వహిస్తాం. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలం" అని ఎస్ఐ ముప్పు సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల్ టేకుమట్ల సర్కిల్ సిబ్బంది, TGSP సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అడ్డా కార్మికుల సమస్యల పరిష్కారానికి మేయర్ కు హెచ్ఎంఎస్ వినతిపత్రం



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల పట్టణంలోని అడ్డా కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారికి ప్రత్యేక స్థలం, షెడ్లు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌కు హెచ్ఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించినట్లు జిల్లాఅధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచిర్యాల పట్టణంలో వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు ప్రతిరోజూ ఓవర్‌బ్రిడ్జి ప్రాంతం, ముక్రం చౌరస్తా వద్ద రోడ్లపై నిలబడి పనుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. కార్మికులకు ప్రత్యేక అడ్డా స్థలం లేకపోవడంతో ఎండ, వర్షం, ట్రాఫిక్ రద్దీ మధ్య తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలకు గురయ్యే అవకాశం కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కార్పొరేషన్ వెంటనే అడ్డా కార్మికుల కోసం శాశ్వత స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఆ స్థలంలో ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించే షెడ్లు నిర్మించడంతో పాటు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం, మహిళలు--పురుషుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, కూర్చునేందుకు బెంచీలు వంటి కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అడ్డా స్థలాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసి, కార్మికులు గౌరవప్రదమైన, సురక్షితమైన వాతావరణంలో పనుల కోసం వేచి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్ఎంఎస్ జిల్లా కమిటీ వినతిని మేయర్, మున్సిపల్ అధికారులు సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని నరెడ్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి సాయికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి షఫీ, నాయకులు ఎండి హుస్సేన్, అగ్గు మహేష్, పల్లపు శ్రీనివాస్, పెద్దపల్లి సూరయ్య, కొండు రాజు, గుండ్ల లక్ష్మణ్, దున్నపోతుల రమేష్, ముడేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పాటుపడే వ్యక్తి మధుసూదనాచారి

## ప్రజల సేవే పరమార్థంగా భావించే వ్యక్తి...



**శాయంపేట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి 14 సంవత్సరాలు తను వ్యవస్థాపకు డిగా ఉండి కూడా ఏ పదవి ఆశించకుండా పార్టీ కోసం పనిచేసిన మచ్చలేని నాయ కుడు మధుసూదనాచారి ఇటీవల కొంతమంది పదవి లేకుండా బతకలేని నాయ కులు తమ వ్యాపారాల కోసం పార్టీ మారి ప్రజలను మోసం చేసిన నాయకుడు కనీస ప్రోటోకాల్ పాటించని నాయకులు ప్రగల్భాలు పల కడం మానుకోవలని హిత వు చెప్పడం సిగ్గుచేటు భూ పాలపల్లి జిల్లా సృష్టికర్త మధుసూదనాచారి ఏ గ్రా. మానికి వెళ్లినా మధుసూద నాచారి చేసిన అభివృద్ధిని ఇప్పటికీ ప్రజలు గుర్తుంచు కుంటున్నారు ప్రజల కష్టా లతో పనిలేకుండా పదవులు మరియు సంపాదనే ధ్యే యంగా ముందుకు సాగే కొంతమంది ప్రబుద్ధులు కావాలని బురద చల్లే ప్రయ త్నం చేస్తే ప్రజలు తిప్పికొడు తారని హెచ్చరింస్తున్నాం కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోగానే పార్టీ మారిన మీ చరిత్రను ప్రజలు గమనిస్తు న్నారు మీరు రేపు పార్టీ మారను అని గ్యారంటీ ఇస్తారా! మీరు కట్టిన వెంక టేశ్వర స్వామివారి గుడి మీద ప్రమాణం చేసి కాంగ్రెస్ తో మంతనాలు జరపడం లేదని చెప్పగలరా పార్టీ ని విచ్ఛిన్నం చేసే నాయకులు మీరు 2001 నుండి ఇప్పటి వరకు ఉద్యమకారులను విస్మరించినీ అనుచరులకు పదవులు పంపకాలు చేసిన నాయకులు మీరు బీఆర్ ఎస్ పార్టీ కోసం నిత్యం పాకులాడే మాపై విమర్శలు చేస్తే సహించేది లేదు తస్మా త్ జాగ్రత్త అని మాజీ మం డల పార్టీ అధ్యక్షులు గుర్రం రవిందర్ అన్నారు ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల మహేందర్, పల్లెబోయిన సారయ్య జాలిగపు అశోక్ అడుప ప్రభాకర్ పోతుగంటి మల్ల య్య కుమారస్వామి నమి తబాజి అశోక్ కోడెపాక బాబు జూపాక సారయ్య యువజన నాయకులు ఉపసర్పంచ్ కొత్తగట్టు సాయి అరికిల్ల విజయ్ తరుణ్ గోపి బూర విజయ్ కుక్కల గణేష్ బాబు శ్రీను పాల్గొన్నారు

# గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడం మానవత్వానికి నిదర్శనం

## పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి...



**పరకాల, నేటిధాత్రి:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అస్వస్థతకు గురైన సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి అత్యవసర వైద్య సేవలు అందించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడం మానవత్వానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం పరకాల అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రాణాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి సకాలంలో వైద్య సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా, పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రాణాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించిన వైద్య బృందానికి, ముఖ్యంగా డాక్టర్ మమతా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మునుపటిలాగే ప్రజా జీవితంలో చురుకుగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుడు విట్టల్ రెడ్డి కన్నుమూత



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు విట్టల్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం కన్నుమూశారు. విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎందరో జీవితాలకు మార్గదర్శకులైన ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు నివాళులర్పిస్తూ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**జగిత్యాల, నేటిధాత్రి:** సూపర్ ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రతి వర్షపు నీటి బొట్టును సద్వినియోగం చేసుకొని భూగర్భ జలాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.



మంగళవారం కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఫార్మ్‌పాండ్‌కు భూమిపూజ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , అనంతరం రీచార్జ్ బోర్‌వెల్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలో చేపడుతున్న కమ్యూనిటీ సోక్‌పిట్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా ప్రతి వర్షపు నీటి బొట్టును భూగర్భంలోకి ఇంకించి నీటి నిల్వలను పెంచడం అత్యంత అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీ.బీ.జీ.ఆర్.ఏ.ఎం. నిధులతో గ్రామాల్లో ఫార్మ్‌పాండ్లు, సోక్‌పిట్లు, ఉట్టకుంటలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ పొలాల్లో ఫార్మ్‌పాండ్లు నిర్మించుకోవడానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫార్మ్‌పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం వల్ల పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందుబాటులో ఉండటంతో పాటు భూగర్భ జలాల మట్టం పెరిగి కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

అనంతరం కోరుట్ల మండలం జోగిన్‌పెల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న వీవో భవనం మరియు అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వీవో భవనం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ ఉండరాదని, నిర్మాణాలన్నీ నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.

ఈ పర్యటనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ జర్నీ.. చిన్నారుల ప్రాణాలతో చెలగాటం



**జహీరాబాద్, నేటిధాత్రి:** పాఠశాల విద్యార్థుల రవాణాలో నిబంధనలు బేఖాతరు అవుతున్నాయి. ఐదుగురు మాత్రమే ప్రయాణించాల్సిన మారుతి వ్యాన్లలో 10 నుంచి 15 మంది వరకు చిన్నారులను కుక్కి తరలిస్తుండగా, ఆటోలు, ద్విచక్ర వాహనాల్లోనూ పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తున్నారు. ఝరాసంగం పరిసర ప్రాంతాల్లో ఈ దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై ఆర్టీఏ, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై ఎంవీఐ మహేశ్వరం వెంకటయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు అతిక్రమించే వాహనాలపై కేసులు నమోదు చేసి అవసరమైతే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి ఆరోపణ.. పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలంలో బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. బాధితుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎస్సై అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ, దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఈ ఆరోపణలపై పోలీసుల అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.

# భారత వాయుసేనలో చేరండి: విద్యార్థులకు పిలుపు




**పటాన్‌చెరు, నేటిధాత్రి:** దేశ సేవకు భారత వాయుసేనలో అధికారులుగా లేదా అగ్నివీరులుగా చేరాలని గీతం విశ్వవిద్యాలయ విద్యార్థులకు భారత వాయుసేన మాస్టర్ వారెంట్ ఆఫీసర్ దీపక్ భరద్వాజ్ పిలుపునిచ్చారు. గీతం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వృత్తి మార్గదర్శక కార్యక్రమంలో పాల్గొని ఐఏఎఫ్‌లో ప్రవేశ అవకాశాలు, ఎంపిక విధానం, అర్హతలు, వృత్తి పురోగతి, సౌకర్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాయుసేన మొబైల్ ఎగ్జిబిషన్, సిమ్యులేషన్ ప్రదర్శన కూడా నిర్వహించారు.

# ఎస్ఐఆర్ నమోదులో యువత భాగస్వామ్యం కావాలి



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమంలో యువత చురుగ్గా పాల్గొనాలని చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి పిలుపునిచ్చారు. చందానగర్ ప్రజ్ఞా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, అర్హులైన విద్యార్థులు ఓటరు నమోదుతో పాటు తల్లిదండ్రులు, బంధువులు, పొరుగువారి వివరాల ధ్రువీకరణలో సహకరించాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాదని పేర్కొంటూ, ప్రతి అర్హుడు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామి కావాలని కోరారు.

## జీసీసీలో అక్రమాలపై ఫిర్యాదు.. విచారణకు ఎమ్మార్పీఎస్ డిమాండ్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మహాదేవపూర్ జీసీసీలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై రాష్ట్ర గిరిజన సహకార సంస్థ వైస్ చైర్మన్--కమ్--మేనేజింగ్ డైరెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. డెలివరీ బాయ్‌లకు బకాయిలు చెల్లించకపోవడం, అదనపు వసూళ్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మేనేజర్‌ను తొలగించి కొత్త అధికారిని నియమించాలని, సంస్థలో పారదర్శకతను నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

# రోడ్లపై పశువులు వదిలితే గోశాలకు తరలింపు



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపల్ పరిధిలో రహదారులపై సంచరిస్తున్న పశువులను మూడు రోజుల్లోగా తొలగించాలని పశువుల యజమానులకు మున్సిపల్ కమిషనర్ పి. పవన్ సూచించారు. గడువు ముగిసిన తర్వాత కూడా రోడ్లపై కనిపించే పశువులను పురపాలక సంఘం స్వాధీనం చేసుకుని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా యజమానులు తమ పశువులను ఇంటి ఆవరణలో లేదా తగిన ప్రదేశాల్లో ఉంచి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు.

## సూపర్వైజర్‌తో దురుసు ప్రవర్తన.. అధికారిపై చర్యలకు డిమాండ్



**జైపూర్, నేటిధాత్రి:** ఇందారం అండర్‌గ్రౌండ్ గనిలో మైనింగ్ సూపర్వైజర్‌తో ఓ ఇంజనీర్ అధికారి దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ మైనింగ్ స్టాఫ్ సభ్యులు మంగళవారం నిరసన తెలిపారు. బాధ్య అధికారిపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రూప్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. నాగన్నకు వినతిపత్రం అందజేశారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులతో అధికారులు గౌరవప్రదంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వర్షాలు కురవాలని భక్తాంజనేయస్వామికి పూజలు



**పరకాల, నేటిధాత్రి:** మండలంలోని మల్లక్కపేట గ్రామంలో వెలసిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామివారికి కలశాభిషేకం, సింధూరార్చన, వరుణ యాగం వైదిక పద్ధతిలో ఘనంగా నిర్వహించి, రైతులకు మంచి పంటలు పండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రత్నాకర్ రెడ్డి, ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాథాచార్యులు, శరత్ చంద్ర ఆచార్యులు, రాఘవాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్ గోపు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

## హుజురాబాద్ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ... కేసీఆర్ గారి దూరదృష్టితో ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వేలాది పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచాయని అన్నారు.

ఈ పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన సహాయం అందిందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని ఆయన విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను సకాలంలో అందజేయడంతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని వీణవంక, జమ్మికుంట రైతుల ప్రయోజనాల కోసం పెండింగ్‌లో ఉన్న కాల్వల ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని పంపుల ద్వారా ఎత్తిపోసి హుజూరాబాద్ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు. రైతులు, మహిళలు, పేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత కావాలని, ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దాసరపు సరోజన రాజేందర్ జడల రమేష్, మ్యాదగోని తిరుపతి గౌడ్, మండల కుమార్, గజ్జల మొగులయ్య, రామిడి సంపత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు మాదాసి సునీల్, ఎండి రషీద్, సతీష్ గౌడ్, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, సత్యనారాయణ నాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ టీఆర్ఎస్ ఇన్‌చార్జిగా సంజీవరావు నాయక్



కోదాడ, నేటిధాత్రి: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జిగా భూక్య సంజీవరావు నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోదాడలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు సంజీవరావు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# నేరెళ్ల బాధితులకు కవిత పరామర్శ..

## న్యాయం జరిగే వరకు పోరాటం...



**తంగళ్లపల్లి, నేటిధాత్రి:** తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో ఘటన బాధిత కుటుంబాలను తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. థర్డ్ డిగ్రీకి గురైన బాధితులకు ఇప్పటికీ న్యాయం జరగలేదని, ఘటనకు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ కమిషన్ నివేదిక వెలువడే వరకు పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే బాధితులతో కలిసి ఢిల్లీకి వెళ్లేందుకు కూడా సిద్ధమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గడ్డి మందు పిచికారీ చేయించిన సర్పంచ్



**జహీరాబాద్, నేటిధాత్రి:** రాయికోడ్ మండలంలోని యూసుఫూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సంగారెడ్డి మంగళవారం అన్ని వీధులలో గడ్డి మందు పిచికారీ చేయించారు. గడ్డి మందు పిచికారి చేయడం వలన అనవసరమైన కలుపు మొక్కలు పెరగకుండా నిరోధించవచ్చని, తద్వారా దోమల బెడద నుంచి గ్రామాన్ని కాపాడవచ్చని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 100% స్వచ్ఛ గ్రామంగా తన గ్రామాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డ్ మెంబర్లు, పాలకవర్గ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.60 వేల చెక్కు అందజేత



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన సంగం మానయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.60 వేల ఆర్థిక సహాయ చెక్కును మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయని మహబత్‌పూర్ గ్రామ సర్పంచ్ ఎల్గోయి లక్ష్మణ్ తెలిపారు. వైద్య చికిత్సకు ఆర్థిక చేయూత అందించిన ప్రభుత్వం, మంత్రికి లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాశి స్విఫ్ట్ ఆర్‌సీహెచ్ 971 పత్తి విత్తనాలతో మోసపోయాం

- 50 ఎకరాల్లో రాశీ స్విఫ్ట్ ఆర్ సిహెచ్ 971 పత్తి విత్తనాల సాగు.
- నాసిరకం విత్తనాలు అంటగట్టారని కంపెనీపై ఆగ్రహం
- ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి పెట్టాం:గోపాలపురం రైతుల ఆవేదన
- నష్టపరిహారం చెల్లించకుంటే కలెక్టర్ కు పిర్యాదు చేస్తాం
- 24డి గడ్డి మందు ప్రభావంతో పత్తి మొక్కల మార్పు....నా పరిజ్ఞానంతో చెప్తున్న..: రాశి సీడ్స్ నర్సంపేట ఫీల్డ్ ఆఫీసర్ బానోతు మధు
- పంటలు పరిశీలన చేసి నివేదికలు ఉన్నతాధికారులకు పంపిస్తాం..
- మండల వ్యవసాయ శాఖ అధికారి గాజుల శ్యామ్








-రైతు భాషిడి రవి శంకర్



-బాధిత రైతు గాదం మహేందర్



బాధిత రైతు చింతల శ్రీనివాస్



-బాధిత రైతు బోగ వెంకటరాజం



-బాధిత రైతు చెరుకుపెల్లి ఇంద్రారెడ్డి



దుగ్గొండి హాక ఫార్మర్ సర్వీస్ సెంటర్ సీడ్స్ బిల్లు



దుగ్గొండి.. లక్ష్మీ గణపతి సీడ్స్ దుకాణంలో కొనుగోలు చేసిన విత్తనాల బిల్లు



ఏపుగా పెరిగే క్రమంలో రోగం బారినపడ్డ పత్తి పంటలు



రాశి స్విఫ్ట్ రకం పత్తి విత్తనాలతో మోసపోయాం అని ఆవేదన వ్యక్తం చేస్తున రైతులు



నష్టపోయిన పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఈఓ భారతి

నర్సంపేట,నేటిధాత్రి:

నకిలీ, నాసిరకం విత్తనాలు అంటగట్టి తమను దారుణంగా మోసం చేశారంటూ రాశీ స్విఫ్ట్ విత్తన కంపెనీపై బాధితులైన పత్తి రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గోపాలపురం,దుగ్గొండి గ్రామాలకు చెందిన 25 మంది రైతులు సుమారు 50 ఎకరాల్లో 'రాశి స్విఫ్ట్ (ఆర్ సిహెచ్ 971 BGII) రకం పత్తి విత్తనాలను సాగు చేయగా, పంట ఏపుగా పెరగకపోవడంతో పాటు మొక్కల ఎదుగుదలలో విపరీతమైన మార్పులు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి ఇంద్రారెడ్డి, బోగా వెంకటరాజం,చింతల శ్రీనివాస్,భాషాడి రవిశంకర్, బోయిని శ్రీధర్ ,గాదం మహేందర్,మోహన్ రావు, ఏ.రవి పలువురు రైతులు మాట్లాడుతూ రాశి విత్తనాల కంపెనీ నుండి మా గోపాలపురం గ్రామంలో రాశి స్విఫ్ట్ ఆర్ సిహెచ్ 971 BGII రకం అనే పత్తి విత్తనాల వలన అధికడిగుబడులు వస్తాయని మా కంపెనీలో ఎలాంటి నాసిరకం విత్తనాలు ఉండవని నమ్మబలికి అధిక ఆశలకు ప్రలోభ పెట్టారని ఆరోపించారు. రాశి కంపెనీ ప్రతినిధుల మాటలు,వారు చూపించిన ప్రకటనకు మా రైతుల కష్టాలు తీరుతాయని నమ్మకంతో వరంగల్ పట్టంలోని దేవి సీడ్స్ దుకాణంలో అలాగే దుగ్గొండి మండల కేంద్రంలో గల లక్ష్మీ గణపతి సీడ్స్ అండ్ ఫెస్టీ సైడ్స్ దుకాణం, హాక ఫార్మర్ సర్వీస్ సెంటర్ సీడ్స్ ఫర్టిలైజర్స్, ఫెస్టీ సైడ్స్ దుకాణంతో మరికొన్ని సీడ్స్ షాపుల్లో రాశి స్విఫ్ట్ ఆర్ సిహెచ్ 971 రకం అనే పత్తి విత్తనాలు తెచ్చుకొని పంటలు సాగు చేశాము. 8 నుంచి 12 ఆకులు వచ్చిన తర్వాత గోంగూర ఆకుల విధానంలో ముడత రోగం వచ్చిందని రైతులు పేర్కొన్నారు. ఈ క్రమంలో విత్తనాలు ఇచ్చిన సీడ్స్ ఫర్టిలైజర్స్ షాపుల యాజమాన్యాలకు తెలుపగా వారు ఇచ్చిన వివిధ రకాల మందులు,ప్రోటీన్స్ వాడినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుంటాపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలో ఎలాంటి కలుపు నివారణ రసాయనాలు పిచికారి చేయలేదని రైతులు తెలిపారు. ఇప్పటికే ఒక్కో ఎకరాకు సుమారు రూ 30 వేల పైబడి పెట్టుబడులు పెట్టామని తెలిపారు. రాశి స్విఫ్ట్ ఆర్ సిహెచ్ 971 రకం అనే పత్తి విత్తనాలతో పంటలు సాగుచేసుకొని కష్టాలు తీరుతాయని అనుకుంటే నాసిరకం విత్తనాలతో అప్పులతో మా కుటుంబాలు ఆగమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ శాఖ అధికారికి పిర్యాదు చేయగా పంటలను పరిశీలించారని అందుకు గల కారణాల కోసం సైటిస్టులను పిలిపించి పరిశీలన చేస్తామని తెలిపారని రైతులు చెప్పారు. గత కొన్ని రోజులుగా కంపెనీ వారికి తెలిపితే, మీరు 24-డి' అనే గడ్డి మందు పిచికారి చేశారు కావచ్చు ఆ ప్రభావంతో రాశి స్విఫ్ట్ ఆర్ సిహెచ్ 971 రకం గల పంటలు ఆకారం మారుతున్నాయని బదలాయిస్తున్నాడని కంపెనీ ప్రతినిధిపై ఆగ్రహం వ్యక్తం చేశారు..రాశి స్విఫ్ట్ ఆర్ సిహెచ్ 971 రకం విత్తనాల బాధిత రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాశీ విత్తన కంపెనీపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసి న్యాయం జరిగే వరకు పోరాడతామని రైతులు హెచ్చరించారు.

### 24-డి గడ్డి మందు ప్రభావమే కారణం:రాశి సీడ్స్ ప్రతినిధి

ఘటనపై రాశి సీడ్స్ నర్సంపేట ఫీల్డ్ ఆఫీసర్ బానోతు మధు మాట్లాడుతూ.. తన ప్రాథమిక పరిజ్ఞానం ప్రకారం చేనులో కొట్టిన '24-డి' అనే గడ్డి మందు (కలుపు సంహారిణి) ప్రభావం వల్లనే పత్తి మొక్కల ఆకారంలో మార్పులు వచ్చాయని, విత్తనాల లోపం కాదని అభిప్రాయపడ్డారు. మా కంపెనీ ఉన్నత స్థాయి ప్రతినిధులకు సమాచారం ఇస్తానని తెలిపారు. రాశి స్విఫ్ట్ ఆర్ సిహెచ్ 971 రకం పత్తి విత్తనాల పట్ల నర్సంపేట డివిజన్ లో ప్రచారం చేశానని తెలిపారు.

### పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం: ఏవో గాజుల శ్యామ్

దుగ్గొండి మండలంలోని గొల్లపల్లి శివారు గోపాలపురం గ్రామంలో రాశి స్విఫ్ట్ ఆర్ సిహెచ్ 971 రకం దెబ్బతిన్న పత్తి పంటలను మా అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తో ప్రాథమికంగా పరిశీలన చేయించాం. నేను కూడా పరిశీలన చేసి సంబంధిత వ్యవసాయ శాఖ సైటిస్టులతో పూర్తి స్థాయిలో పరిశీలించి, క్షేత్రస్థాయి పరిశోధనల అనంతరం సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో గాజుల శ్యామ్ తెలిపారు. రైతులకు న్యాయం జరిగేందుకు బాధ్యత వహిస్తానని ఏఓ శ్యామ్ వివరణ ఇచ్చారు.

### తూతూ మంత్రంగా సీడ్స్, ఫర్టిలైజర్స్ షాపుల్లో పోలీస్, వ్యవసాయ శాఖ తనిఖీలు?.

పంటల సాగుకు ముందుగానే పోలీస్ శాఖ,వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా సీడ్స్, ఫర్టిలైజర్స్ షాపుల్లో చేస్తున్న తనిఖీలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. షాపుల్లో నామమాత్రంగా పరిశీలన చేయడం ద్వారానే నకిలీ విత్తనాలు,ఫర్టిలైజర్స్ పుట్టగొడుగుల్లాగ పుట్టుకొస్తున్నాయని పలువురు రైతులు,రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం చేస్తే ఆయా దుకాణాల్లో నకిలీల వ్యవహారం వచ్చే ప్రమాదాలు ఉన్నాయని ప్రజా సంఘాలు,రైతులు తెలుపుతున్నారు.

# అమరదామంలో దెబ్బతిన్న ఓపెన్ జిమ్ ఫ్లోరింగ్



- వ్యాయామం చేసేవారికి ఇబ్బందులు.. మరమ్మతులు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి
- పచ్చదనం పెంపు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు వినతి

పరకాల, జూలై 28 నేటిధాత్రి:

పరకాల పట్టణంలోని అమరదామం పట్టణ ప్రజలకు విశ్రాంతి, ఆరోగ్య పరిరక్షణ, ఉదయం, సాయంత్రం నడక, వ్యాయామం, చిన్నారుల వినోదానికి ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది. ప్రతిరోజూ వందలాది మంది ఈ ప్రాంగణాన్ని వినియోగిస్తున్నప్పటికీ, ఓపెన్ జిమ్‌లో ఏర్పాటు చేసిన రబ్బరు ఫ్లోరింగ్ పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. అనేక చోట్ల రబ్బరు పలకలు పగిలిపోవడం, మరికొన్ని చోట్ల పూర్తిగా ఊడిపోవడం వల్ల వ్యాయామం చేసే వారికి ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ అధికారులు మరమ్మతులపై దృష్టి సారించకపోవడంతో వెంటనే దెబ్బతిన్న ఫ్లోరింగ్‌ను తొలగించి కొత్త ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆరోగ్య పరిరక్షణకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు అందుబాటులో ఉండాలి

ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను అన్ని వయసుల వారు వినియోగిస్తున్నారని స్థానికులు తెలిపారు. అయితే ఫ్లోరింగ్ దెబ్బతినడంతో వృద్ధులు, మహిళలు, యువత వ్యాయామం చేయడానికి వెనుకాడుతున్నారని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి జిమ్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజా ధనంతో ఏర్పాటు చేసిన సౌకర్యాలు నిర్లక్ష్యానికి గురికాకుండా క్రమం తప్పకుండా నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

### పచ్చదనం పెంపునకు ప్రత్యేక చర్యలు అవసరం

అమరదామంలోని ఖాళీ ప్రదేశాలు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయని, అక్కడ నీడనిచ్చే, పర్యావరణానికి మేలు చేసే మొక్కలు నాటితే ప్రజలకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని స్థానికులు సూచిస్తున్నారు. పచ్చదనం పెరగడం వల్ల వేసవిలో చల్లని వాతావరణం ఏర్పడటంతో పాటు ప్రజలు ఎక్కువ సమయం అక్కడ గడిపే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. ఉద్యానవనాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు పూల మొక్కలు, అలంకార మొక్కలు కూడా నాటాలని కోరుతున్నారు.

### పరిశుభ్రత లోపంతో దోమల బెడద

వర్షాకాలం కావడంతో అమరదామం పరిసరాల్లో కలుపు, చిత్తడి మొక్కలు వేగంగా పెరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. వాటిని ఎప్పటికప్పుడు తొలగించకపోతే దోమలు విపరీతంగా పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే ప్రజలు దోమల కారణంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి చెత్త పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైతే దోమల నివారణ చర్యలను కూడా చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలి

అమరదామం కేవలం విశ్రాంతి కేంద్రం మాత్రమే కాకుండా పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే ప్రధాన ప్రజా వేదికగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. అందువల్ల ఓపెన్ జిమ్ మరమ్మతులు, కొత్త ఫ్లోరింగ్ ఏర్పాటు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కల నాటకం, పరిశుభ్రత నిర్వహణ, తాగునీరు, విద్యుత్ దీపాలు, కూర్చునే బెంచీలు వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అమరదామాన్ని అన్ని వయసుల వారికి అనువైన ఆదర్శ ప్రజా విశ్రాంతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు బొచ్చు రాజు

# మాదకద్రవ్యాల రహిత దేశ నిర్మాణంలో యువతే శక్తి



హనుమకొండ, నేటిధాత్రి:

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్--హనుమకొండ నిర్వహించిన "వికసిత భారత్ కోసం నశా ముక్త యువ" అవగాహన కార్యక్రమం మంగళవారం హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఘనంగా జరిగింది.

కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ప్రారంభించి మాట్లాడారు. మాదకద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతలో అవగాహన పెంపొందించడం నేటి అవసరమన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా నా భారత్ జిల్లా అధికారి భూక్య సంజీవ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా యువత కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, లభిస్తున్న అవకాశాలు, "వికసిత భారత్ కోసం నశా ముక్త యువ" కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. మాదకద్రవ్యాల రహిత, అభివృద్ధి చెందిన దేశ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు ఈ. కవిత, డాక్టర్ రామా రత్నమాల, డాక్టర్ వి. మమత, జాతీయ విద్యార్థి దళం అధికారి డాక్టర్ బి. సువర్ణ,



నా భారత్ కార్యాలయ పర్యవేక్షకుడు బనోతు దేవిలాల్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా ఎనిమిది పోటీలు నిర్వహించగా, ప్రతి పోటీలో తొలి మూడు స్థానాలు సాధించిన విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999